# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






విజయవాడ | సంపుటి:13 | సంచిక:289 | ఆదివారం | మార్చి 30, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana





- ఆత్మగౌరవం పార్టీ నినాదం...తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది మహనీయుడి విజన్ టీడీపీ...
- సంక్షేమ పథకాలను పరిచయం చేసింది టీడీపీనేపార్టీనే
- ప్రాణంగా భావించే పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నా
- ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు జెండా వదల్లేదు.. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుంటా
- పార్టీకి మనమంతా వారసులం.. పెత్తందారులం కాదు
- 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు ఒక అసాధారణ రికార్డ్
- ఎన్నికల హామీలన్నీ నెరవేర్చుతాం
- తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు

పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్‌కు నివాళి, అనంతరం కార్యకర్తలు, నేతలతో కలిసి జెండా ఎగురవేసిన సీఎం

# ప్రజల ఆకాంక్షలు తీర్చడానికి పుట్టిన పార్టీ తెలుగుదేశం



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-

రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక పెను సంచలనమని టీడీపీ అధినేత, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసమే టీడీపీ పుట్టిందన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత ప్రపంచంలో ఒక్క తెలుగుదేశానికే దక్కిందని తెలిపారు. నాడు రాష్ట్రంలో పరిస్థితులు చూశాక హైదరాబాద్ వేదికగా తెలుగుదేశం పార్టీ పెడుతున్నట్లు ఎన్టీఆర్ ప్రకటకించారని గుర్తు చేశారు. టీడీపీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి వ్యవస్థాకులు ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. రాజకీయాలకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్ టీడీపీ స్థాపనకు ముందు రాజకీయాలంటే పెత్తందారీ వ్యవస్థ. చదువురాని వారిని ముందుపెట్టి కొందరు పెత్తనం చేసేవారు. విద్యావంతులను రాజకీయాల్లోకి తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. రాష్ట్రం బాగుండాలంటే యువరక్తం రావాలని ఆయన ఆలోచించారు. అప్పటివరకూ పాలనకే ప్రభుత్వాలు పరిమితం కాగా ఎన్టీఆర్ వచ్చాక సంక్షేమానికి శ్రీకారం చుట్టారు.

మిగతా 2లో

-కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతా
-పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది మా విధానం
-పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి
-సంక్షేమ సారధి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న
-టిడిపి ఆవిర్భావ సభలో ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



# ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలం!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పసుపు జెండా మనకు ఎమోషన్...43 ఏళ్ల ప్రయాణం లో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టిఆర్.

కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేసారు.

మిగతా 2లో

## పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందించేలా విధులు నిర్వర్తించాలి

ప్రజాభూమిప్రతినిధి,కడప:-

పోలీస్ శాఖ ప్రతిష్ట మరింత పెంపొందించేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ జిల్లా ను గంజాయి, ఇతర నిషేదిత మత్తు పదార్థాల రహితంగా చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. గంజాయి సేవించే అవకాశం ఉన్న శివారు



ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, త్వరితగతిన ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల కు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ప్రశంసా పత్రాలు అందచేసి అభినందించారు.



















# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






విజయవాడ | సంపుటి:13 | సంచిక:289 | ఆదివారం | మార్చి 30, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెలరూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana





- ఆత్మగౌరవం పార్టీ నినాదం...తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది మహనీయుడి విజన్ టీడీపీ...
- సంక్షేమ పథకాలను పరిచయం చేసింది టీడీపీనేపార్టీనే
- ప్రాణంగా భావించే పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నా
- ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు జెండా వదల్లేదు.. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుంటా
- పార్టీకి మనమంతా వారసులం.. పెత్తందారులం కాదు
- 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు ఒక అసాధారణ రికార్డ్
- ఎన్నికల హామీలన్నీ నెరవేర్చుతాం
- తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు

పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్‌కు నివాళి, అనంతరం కార్యకర్తలు, నేతలతో కలిసి జెండా ఎగురవేసిన సీఎం

# ప్రజల ఆకాంక్షలు తీర్చడానికి పుట్టిన పార్టీ తెలుగుదేశం



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-

రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక పెను సంచలనమని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసమే టీడీపీ పుట్టిందన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత ప్రపంచంలో ఒక్క తెలుగుదేశానికే దక్కిందని తెలిపారు. నాడు రాష్ట్రంలో పరిస్థితులు చూశాక హైదరాబాద్ వేదికగా తెలుగుదేశం పార్టీ పెడుతున్నట్లు ఎన్టీఆర్ ప్రకటకించారని గుర్తు చేశారు. టీడీపీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి వ్యవస్థాకులు ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. రాజకీయాలకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్ టీడీపీ స్థాపనకు ముందు రాజకీయాలంటే పెత్తందారీ వ్యవస్థ. చదువురాని వారిని ముందుపెట్టి కొందరు పెత్తనం చేసేవారు. విద్యావంతులను రాజకీయాల్లోకి తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. రాష్ట్రం బాగుండాలంటే యువరక్తం రావాలని ఆయన ఆలోచించారు. అప్పటివరకూ పాలనకే ప్రభుత్వాలు పరిమితం కాగా ఎన్టీఆర్ వచ్చాక సంక్షేమానికి శ్రీకారం చుట్టారు.

మిగతా 2లో

-కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతా
-పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది మా విధానం
-పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి
-సంక్షేమ సారధి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న
-టిడిపి ఆవిర్భావ సభలో ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



# ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలం!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పసుపు జెండా మనకు ఎమోషన్...43 ఏళ్ల ప్రయాణం లో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టిఆర్.

కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేసారు.

మిగతా 2లో

# పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందించేలా విధులు నిర్వర్తించాలి

-గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి
-క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్ జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలి
-రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలి
-నేరసమీక్షా సమావేశంలో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్




ప్రజాభూమిప్రతినిధి,కడప:-

పోలీస్ శాఖ ప్రతిష్ట మరింత పెంపొందించేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు మాట్లాడుతూ జిల్లా ను గంజాయి, ఇతర నిషేదిత మత్తు పదార్థాల రహితంగా చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. గంజాయి సేవించే అవకాశం ఉన్న శివారు ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, త్వరితగతిన ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల కు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, మట్కా జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని,

అలాగే బెట్టింగ్ యాప్స్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాలను క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియచేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని, గతంలో ప్రమాదాలు జరిగిన బ్లాక్ స్పాట్స్, హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సి.సి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మలుపుల వద్ద అతి వేగం, వేగ నియంత్రణ లేకపోవడం వల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ధాబాలు, హోటళ్లు, లాడ్జిలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్ లలో తనిఖీలు నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలూ, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి గస్తీ ని పెంచాలని ఆదేశించారు. గతంలో చోరీ కేసుల్లో సొత్తు త్వరితగతిన రికవరీ చేయాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని, మరోమారు నేరాలకు పాల్పడకుండా చూడాలని తెలిపారు. నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లోని ముళ్లపొదలను తొలగించేలా సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐ లు పాల్గొన్నారు.విధుల్లో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందచేసి అభినందించిన జిల్లా ఎస్.పి గారు:విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ప్రశంసా పత్రాలు అందచేసి అభినందించారు.

# జైల్లో ఉండాల్సిన వ్యక్తి ఈరోజు ముఖ్యమంత్రిగా ఉన్నారు: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

-రేవంత్ రెడ్డి రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నారని విమర్శ
-హక్కులను కాపాడాల్సిన ముఖ్యమంత్రి హరిస్తున్నాడని ఆరోపణ
-తెలంగాణలో రాక్షస, రాబందుల పాలన నడుస్తోందన్న ఆర్ఎస్పీ



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

జైల్లో ఉండాల్సిన వ్యక్తి ఈరోజు ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా ఉన్నారని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల హక్కులను కాపాడాల్సిన ముఖ్యమంత్రి వాటిని హరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో రాక్షస, రాబందుల పాలన నడుస్తోందని అన్నారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సభ లోపల, బయట గణాంకాలతో సహా రేవంత్ రెడ్డి తీరును ఎండగట్టి ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిలబడిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకగా పోరాడటాన్ని ముఖ్యమంత్రి జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని రేవంత్ రెడ్డి లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆర్.ఎస్.పీ అన్నారు.మార్చి 15, 16 తేదీల్లోనే పదిహేను కేసులు పెట్టారని, రీట్వీట్ చేసిన వారిపై కూడా కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అశ్లీలత మీద పెట్టాల్సిన సెక్షన్ 67 ఐటీ యాక్ట్ ని బీఆర్ఎస్ కార్యకర్తల మీద ప్రయోగించి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో 2023లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పడిందని, సైబర్ నేరగాళ్ళ నుంచి ప్రజలను, ప్రభుత్వ శాఖలను, కంపెనీలను కాపాడటానికి మంచి ఉద్దేశంతో ఆ బ్యూరోను ఏర్పాటు చేశారని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి దీనిని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు.డిజిటల్ మోసాల నుంచి ప్రజలను రక్షించాల్సిన ఆ బ్యూరోను రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ సోషల్ మీడియాపై ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు కొందరు రేవంత్ రెడ్డి తొత్తులుగా పని చేస్తూ కాపీ పేస్ట్ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సైబర్ పెట్రోలింగ్ పేరుతో తెలంగాణ భవన్ పై దృష్టి కేంద్రీకరించారని ఆరోపించారు. గాంధీ భవన్, బీజేపీ కార్యాలయాలు సైబర్ పెట్రోలింగ్‌లో ఎందుకు లేవని ప్రశ్నించారు.రేవంత్ సైన్యం పేరిట కేటీఆర్ మీద దారుణమైన పోస్టులు పెట్టినా, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు దారుణమైన పోస్టులు పెట్టినా సైబర్ పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ చెబుతున్న పారదర్శకత ఎక్కడ ఉందో చెప్పాలని నిలదీశారు. ఒకవైపు రాహుల్ గాంధీ రాజ్యాంగంను పట్టుకొని తిరుగుతున్నారని, మరోవైపు రేవంత్ రెడ్డి రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు. బాధితుడు, విచారణాధికారి, జడ్జి, జైలర్, జర్నలిస్టు... ఇలా అన్ని పాత్రలను రేవంత్ రెడ్డి పోషిస్తున్నారని చురక అంటించారు.జైల్లో తనను ఘోరంగా చూశారని అసెంబ్లీలో చెప్పిన రేవంత్ రెడ్డి, అదే జైల్లో తనను బాగా చూసుకున్నారని ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో చెప్పారని గుర్తు చేశారు. నిజానికి సైబర్ పెట్రోలింగ్ జరగాల్సింది సచివాలయంలోనే అన్నారు. రేవంత్ రెడ్డి అన్నదమ్ములు చెబితే కానీ సచివాలయంలో ఫైళ్లు కదలడం లేదని, అక్కడ సైబర్ పెట్రోలింగ్ జరగాలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి రాష్ట్రంలో ప్రతిరోజు వ్యవస్థీకృత నేరాలు చేస్తున్నాయని, ముందు వాటి మీద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ నేతలు ఎన్ని ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. నిజాయతీ గల పోలీసు అధికారులు రేవంత్ రెడ్డికి భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నిజాయతీ గల అధికారులను గుర్తించి ప్రోత్సహిస్తామని, వాళ్లకు ప్రమోషన్లు, మెడల్స్ ఇస్తామని తెలిపారు. హరీశ్ రావును పెట్రోల్ పోసి చంపుతామన్న కాంగ్రెస్ నేత మైనంపల్లిపై పోలీసులు ఎలాంటి కేసు నమోదు చేయలేదని అన్నారు.గాంధీ భవన్‌లో కేసుల స్క్రిప్ట్ తయారు చేస్తున్నారని, పోలీసు అధికారులు వాటిని యథాతథంగా ఎఫ్ఐఆర్‌లుగా నమోదు చేస్తున్నారని ఆరోపించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇప్పటికైనా బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పని చేయాలని హితవు పలికారు. లేకపోతే అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు.

# ఔను..నేనేరా పోలీస్..!

వీరుడిగా పుట్టాడు..వీరుడై బ్రతికాడు..
వీరుడిగానే మరణించాడు..
ఉమేష్ చంద్ర..!
ఖాకీ దుస్తులు ధరించిన కొదమసింహం..
పోలీసుగానే జీవించాడుఅహరహం..
వీరజమానుగా బ్రతికిధీర జవానుగా పోరాడి
అసువులు బాసాడు..
ఉమేష్ చంద్ర..!
ఆయన తలపై ఉన్నదిపోలీసు టోపీ కాదు..
పోలీసు జాతి గౌరవం..
ఒంటిపై ఉన్నదియూనిఫారాన్ని మించినవృత్తి ధర్మం..
భుజాన గర్వంగా నిలిచినవిపతకాలు కాదు..
బిడ్డను చూసి గర్వపడినజాతీయ పతాకాలు..
అలుపెరుగని రణం..
భారతీయ పోలీసుకే గర్వకారణం..



ఉమేష్ చంద్ర..!
ప్యాక్షన్ కే వణుకు పుట్టించిన పోలీసు పులి..
పులివెందులకే పోలీసు పవర్ చూపి ఫీవర్ తెప్పించిన సూపర్ కాప్ఉమేష్ చంద్ర..!
కడప గడపలోతన ఉనికే చరిత్ర..
అక్కడ ఆయన కొలువుఒక క్రైమ్ థ్రిల్లర్..
హింసకు భయము..పోలీసుకు సలాము..
అదే అదే..
ఉమేష్ చంద్ర..!
ప్రాణం పోయే వేళ సైతంవెన్ను చూపని శౌర్యం..
ఆ పరాక్రమం చూసి బెంబేలెత్తిన మావోయిస్టు క్రౌర్యం..
మరణంలోనూ తలవంచని విక్రమం..
మనిషిగా మరణించినాపోలీసుగా బ్రతికి ఉండేనిజమైన ఖాకీ..
ఉమేష్ చంద్ర..!
పోలీసు అమరవీరునికి
జయంతి ప్రణామాలు
సురేష్..994854628

ప్రజాభూమి

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అపశృతి

ప్రజాభూమి,పలాస:
వజ్రపుకొత్తూరు మండలం కొత్తపేట గ్రామంలో జరిగిన టీడీపీ 43వ ఆవిర్భావ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది.
టీడీపీ కార్యకర్త బడే.ధనరాజు కి కరెంట్ షాక్ కొట్టడంతో అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. అతన్ని పూండిలో ఒక



ప్రైవేట్ హాస్పిటల్ చేర్పించడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే మండల టీడీపీ నాయకులంతా కలిసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధనరాజ్ ని పరామర్శించి, ధైర్యం చెప్పడం జరిగింది.

# ప్రజల ఆకాంక్షలు తీర్చడానికి పుట్టిన పార్టీ తెలుగుదేశం

మొదటిపేజీ తరువాయి
తెలుగువారు ఉన్నంత వరకూ టీడీపీ ఉంటుంది. మనందరం పార్టీకి వారసులమేగానీ పెత్తందారులం కాదు. ఎన్నో పార్టీలు వచ్చాయి... కనుమరుగయ్యాయి. అన్ని రాజకీయ పార్టీలకంటే టీడీపీ భిన్నగా పనిచేసింది కాబట్టే నిలబడింది. టీడీపీని లేకుండా చేస్తామని విర్రవీగినవారు కాలగర్భంలో కలిసిపోయారు. టీడీపీ స్థాపించిన ముహూర్తబలం, సంకల్పం చాలా గొప్పది. చరిత్రలో తెలుగుదేశం నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు శాశ్వతంగా వస్తాయి. 43 సంవత్సరాలుగా పార్టీకి ఎన్నో సంక్షోభాలు వచ్చాయి. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా తీసుకున్నాం. సవాళ్లు అధిగమించామంటే అందుకు కార్యకర్తల అండదండలే కారణం. పార్టీయే ప్రాణంగా బతికే పసుపు సైనికులందరికీ మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నాను. ప్రజల కోసం చేసిన పనులే ఎన్టీఆర్‌ను యుగపురుషుణ్ణి చేశాయి.తెలుగువారి ఆత్మ గౌరవం టీడీపీ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం. ఎవరైనా చరిత్ర రాస్తే టీడీపీ ఆవిర్భావానికి ముందు తర్వాత అని రాయాలి. తెలుగువారిని అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ టీడీపీ. తెలుగు వారి ఆత్మవిశ్వాసం చాటిన జెండా టీడీపీ. తెలుగువారికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీడీపీ. ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా టీడీపీ.

రైతుల వెన్నంటే ఉండి కన్నీరు తుడిచిన జెండా టీడీపీ. సామాజిక న్యాయం చేస్తున్న జెండా టీడీపీ. భావితరాలకు అండగా నిలిచే జెండా మన పసుపు జెండా. పసుపు జెండాకు ఒక విశిష్టత ఉంది. అన్నదాతలకు అండగా నాగలి, కార్మికులకు, పారిశ్రామిక ప్రగతికి చిహ్నంగా చక్రం, నిరుపేదలకు నీడ అందించేందుకు ఇల్లు... ఈ విశిష్టతలు మన జెండాలో మాత్రమే కనిపనిస్తాయి. టీడీపీ స్థాపనతో బలహీన వర్గాలకు రాజకీయ అధికారం అప్పుడే పార్టీ స్థాపించి 43 ఏళ్లు గడిచిపోయాయా అనిపిస్తోంది. టీడీపీ వచ్చాకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు రాజకీయ అధికారం వచ్చింది. ఒకప్పుడు బీసీలంటే లెక్కలేనితనం ఉండేది. రాజకీయ గుర్తింపు ఉండేది కాదు. బీసీలంటే సమాజానికి వెన్నుముక అనే గుర్తింపు తెచ్చాం. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరింత పైకి తెస్తాం. మొన్నటి ఎన్నికల్లో అన్న వర్గాలు, అన్ని కులాలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ సీట్లు ఇచ్చాం. భవిష్యత్ లోనూ ఏ కులం కూడా మాకు అన్యాయం జరిగింది అనే మాట రాకుండా అందరికీ న్యాయం చేస్తాము. ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాము. కార్యకర్తలే టీడీపీకి బలం నా ప్రాణసమానమైన తెలుగుదేశం కార్యకర్తలకు పాదాభివందనం చేస్తున్నాను. ఆనాడు ఎన్టీఆర్ చైతన్యరథంతో వీధుల్లోకి వెళితే 9 నెలలు ఆయనకు అండగా రాత్రింబవళ్లు కార్యకర్తలు పనిచేశారు. వస్తున్నా మీకోసం పాదయాత్రలో భాగంగా 208 రోజులు, 2,817 కిలోమీటర్లు నేను పాదయాత్ర చేస్తే నాకు అండగా నిలబడ్డారు. యువగళం పేరుతో నారా లోకేష్ 226 రోజులు, 3,112 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. 2024లో అధికారంలోకి రావడానికి దోహదం చేసిన యువగళానికి కార్యకర్తలు నీరాజనం పలికారు. జాతీయ రాజకీయాల్లో చెరగని ముద్ర టీడీపీదిటీడీపీ ప్రాంతీయ పార్టీ మాత్రమే కాదు. జాతీయ భావాలు ఉండే దేశభక్తి కలిగిన పార్టీ అవకాశాలు మనకు వచ్చాయి. నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యక్తి ఎన్టీఆర్. యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం. ఎన్డీఏ 1, ఎన్డీఏ టూలో అలాగే ప్రస్తుతం కేంద్రంలోనూ టీడీపీ కీలకపాత్ర పోషిస్తోంది . దేశంలో మరే పార్టీకి దక్కని విధంగా పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా టీడీపీ పనిచేసింది. బాబా సాహెబ్ అంబేద్కర్ కి భారతరత్న రావడంలో ఎన్టీఆర్ కీలకపాత్ర పోషించారు. విద్యుత్ సంస్కరణలు తెచ్చింది టీడీపీనే. మౌలిక సదుపాయాల్లోనూ సంస్కరణలకు నాంది పలికాం. విద్యా సంస్కరణలు తెచ్చాం. టీడీపీ ముందుచూపుతోనే సంపద సృష్టి సాధ్యమైంది. ఆనాడు టీడీపీ ప్రారంభించిన పనుల వల్ల దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారుటీడీపీ మొదటినుంచి కార్యకర్తల కోసం ఆలోచించిన పార్టీ. ఒక కార్యకర్తను నడిరోడ్డుపై చంపినప్పుడు ఎంతో బాధపడ్డాను. నేను నిద్రపోని రోజులున్నాయి. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల పిల్లలను చదివించే బాధ్యత తీసుకున్నాం. ఎన్నో సవాళ్లు వచ్చాయి. 43 ఏళ్ల సుధీర్ఘ ప్రయాణంలో మీ త్యాగాలు చూశాను. మీ కష్టాలు చూశాను. మీ ధైర్యసాహసాలు చూశాను. 2019- 24లో మీరు పడిన బాధలు చూశాను. మీ ఆస్తులను ధ్వంసం చేశారు. టీడీపీని వదిలేస్తే నీ ప్రాణం ఉంటుందని చంద్రయ్య మెడపై కత్తి పెట్టారు.. కానీ నా ప్రాణం పోయినా పర్లేదు టీడీపీ జెండా వదలను అని తుదిశ్వాస వదిలాడు. మీ త్యాగాలను నేను మరిచిపోలేను. గత పాలకులు విష సంస్కృతి తెచ్చారు. కార్యకర్తల త్యాగాలు గుర్తుంచుకుంటాం. నేను బయటకువస్తే కిలోమీటర్ల కొద్దీ పరుగెత్తిన కార్యకర్తలు ఉన్నారు. రాజకీయ కక్షలకు టీడీపీ దూరం. అదే సమయంలో మంచికి మంచి.. ఎవరైనా చెడు చేసి తప్పించుకోవాలంటే తాట తీస్తాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే టీడీపీకి ఓటమి లేదు. కార్యకర్తల్లో జోష్ తగ్గితే విపక్షాలకు కొమ్ములు వస్తాయి. కుటుంబ పెద్దగా మిమ్మల్ని ఆదుకునే బాధ్యత తీసుకుంటాం. కార్యకర్త ఫస్ట్... నాయకుడు తర్వాత. నాయకులు వస్తుంటారు. కానీ కార్యకర్తలు శాశ్వతంగా ఉంటారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టీడీపీ జనరల్ సెక్రటరీ నారా లోకేష్, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను..ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాందగా పడ్డ ఏపీని నిలబెట్టి, రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలని టీడీపీ, బీజేపీ, జనసేన కలిశాయి. 93 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. మనపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అప్పులు చేసి సంక్షేమం ఇస్తే కొన్నాళ్లకు ఆగిపోతాయి. గత పాలకులు రూ.9 లక్షల 74 వేల కోట్ల అప్పులు మిగిల్చారు. అభివృద్ధి ఆగిపోయే పరిస్థితి వచ్చింది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. రూ.200 పింఛన్ రూ.2000 వేలకు పెంచాం. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏడాదికి రూ.250 చొప్పున రూ.వెయ్యి పెంచదానికి ఐదేళ్ల సమయం తీసుకున్నారు.

కానీ మనం అధికారంలోకి రాగానే ఒకేసారి రూ.3 వేలు నుంచి రూ.4 వేలకు పింఛను పెంచాం. దివ్యాంగుల పింఛను రూ.6000కు పెంచాం. డయాలసిస్ రోగులకు రూ.10000 ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 ఇస్తున్నాం. ఇదంతా కేవలం మానవత్వంతోనే చేస్తున్నాం. పింఛన్లకు ఏడాదికి రూ.33వేల కోట్లు వెచ్చిస్తున్నాం. అన్నా క్యాంటీన్లు పెట్టాం, దీపం 2 కింద ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఏప్రిల్ , మే నెలలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అందిస్తాం. మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. గత ఐదేళ్లలో నిలిపేసిన అమరావతి, పోలవరం పనులు తిరిగి ప్రారంభించాం. పెట్టుబడులకు ఏపీ స్వర్గధామంఓ వైపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూనే రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాము. రామాయపట్నంలో రూ.90 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. నక్కపల్లిలో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు ముందుకొచ్చింది. రూ.లక్షా 90 వేల కోట్ల పెట్టుబడితో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ పెట్టబోతోంది. రూ.65 వేల కోట్లతో బయో ఫ్యూయల్ అందించేందుకు రిలయన్స్ ముందుకొచ్చింది. రేపు ఉగాది పండుగ రోజున పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 కు శ్రీకారం చుడుతున్నాం. ఆర్థికంగా బలమైన వారు పేదలను ఆదుకుని పైకి తీసుకురావాలి.



## విశ్వ చైతన్యం (ఉగాది కవిత)

ప్రజాభూమి ప్రతినిధి, ఏలేశ్వరం
శిశిరానికి పలికే వీడుకోలుతో...
వసంతానికి పలికే వేడుకోలుతో....
చైత్రం సొబగులతో...
సహజమైన అలంకారాలతో...
ప్రకృతి పులకరించింది.
సంప్రదాయాల సంగమంతో
నవ చైతన్యానికి నాంది పలుకుతూ
ఈ... విశ్వావసు ఉరకలేస్తుంది
అనంతమైనదీ కాలం
సంవత్సరం ఒక ప్రమాణం
పంచాంగం... ఒకానొక
అద్భుత కాల విజ్ఞాన సర్వస్వం
'తిథి' శ్రేయస్సు నిస్తే ....
' వారం ' ఆయుష్ నిస్తుంది .
' నక్షత్రం' పాపాలను తొలగిస్తే...
' యోగం' రోగాలను తరిమే స్తుంది .
' కరణం' కార్యాలకు విజయాన్నిస్తుంది.
భరతమాత బిడ్డలందరం ఒక్కటై
భవ్యమైన దివ్యమైన....
రామ మందిరం నిర్మించుకున్న వేళ
రామరాజ్యంలో....
సనాతన ధర్మ జీవన విధానంలో.....
త్రివేణి సంగమ కుంభమేళా
విశ్వవ్యాప్తమై విజయవంతమైన వేళ
తల్లి లాంటి భూమిని నమ్ముకున్న
కార్మిక, కర్షక సమస్త జీవులు
కాలస్వరూపుడైన పరమాత్మునితో
అనుబంధాన్ని, ఆధ్యాత్మికతను
పెంపొందించుకోవాలి
రాబోయే తరాలకు అందించాలి.

డా. కనకరాజు వొలుపు
ఆంధ్రోపన్యాసకుడు ప్రభుత్వ జూనియర్ కళాశాల,
ఏలేశ్వరం. 94402 29189

## ఎన్టీఆర్ అగుడుజాడల్లో చంద్రబాబు

-ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ పనిచేస్తోంది
-కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి



ప్రజాభూమిప్రతినిధి,కుప్పం:
ఎన్టీఆర్ పేదల పక్షపాతి అని ఆయన స్ఫూర్తితో పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని నారా భువనేశ్వరి అన్నారు. సామాజిక న్యాయం కోసం ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారని, ఆయన అడుగుజాడల్లో సీఎం చంద్రబాబు పయనిస్తున్నారని అన్నారు.4వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కుప్పంలో కార్యకర్తల సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నత కోసమే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని ఆమె పేర్కొన్నారు.అదే విధంగా కేవలం 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆమె తెలిపారు.ఎన్టిఆర్ ఆశయాలకు అనుగుణంగానే సీఎం చంద్రబాబు పార్టీని ముందుకు తీసుకువెళ్తున్నారని, పేదలందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటున్నారని నారా భువనేశ్వరి తెలిపారు.

# ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలం!

మొదటిపేజీ తరువాయి
ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టిడిపి, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43ఏళ్లుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం.

### తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్

సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అన్నారు అన్న సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ - దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ - తెలుగు వారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న. రూ.2 లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టిడిపి. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టిడిపి. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది టిడిపి బిసిలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్య్రం ఇచ్చింది టిడిపి. కుల వివక్ష లేకుండా చేసింది టిడిపి.

### మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!

మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు - ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టిడిపి. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతి చేయడం లో మన కృషి ఉంది. జిఎంసి బాలయోగి గారిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్ గారికి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడం లో కీలక పాత్ర పోషించాం. తెలుగు దేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రెస్ లేకుండా పోయారు.

### అరాచకానికి ఎదురొడ్డాం...ప్యాలెస్ లు బద్దలుగొట్టాం

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్లు గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయం పై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్ల కే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది.

### పేదరికం లేని సమాజమే టిడిపి లక్ష్యం

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే. దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347 పోస్టులతో త్వరలోనే డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం.

అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49 అంటే దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం.త్వరలోనే పి4 కార్యక్రమం కూడా ప్రారంభం కాబోతుంది.

### కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తాం

తెలుగుదేశం పార్టీ లో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టిడిపి. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో... 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో... 1,78,041 సభ్యత్వాలు.. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు మొత్తం... 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేసింది టిడిపి. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం. 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలకు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టం.

### పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా

కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక. పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్ లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా 4వసారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా ... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసిన వారికే పదవి అనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం.

### రెడ్ బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్ బుక్ అంటున్నారు. రెడ్ బుక్ గురించి నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తుంది. కొంతమంది బాత్ రూం లో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారు. అర్థం అయ్యిందా రాజా. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దు, ఇగో వద్దు. అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి, ప్రజల మనసు గెలిచేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు నిరంతరం శ్రమించాలని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.

## పార్టీ పెరుగుదల కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులకు గుర్తింపు రాదా?

### పలువురు టిడిపి కార్యకర్తల ఆవేదన!

ప్రజాభూమి ప్రతి నిధి,
నాగేశ్వరావు జి. కొండూరు
రాజకీయ పార్టీలో పలువురు నాయకులు వ్యక్తిగత స్వార్థంతో రాజకీయాలు చేస్తూ.... పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక పదవులు లబ్ధి పొందుతూ....ఆర్థికంగా, రాజకీయంగా బలపడుతూ ఉంటారు. మరికొంత మంది నాయకులు ఎలాంటి స్వార్థం లేకుండా,నీతి-నిజాయితీతో రాజకీయాలు చేస్తూ,అధికార పార్టీని ఉపయోగించుకోకుండా తాను కష్టపడి సంపాదించిన సంపదతో కొంత రాజకీయాలకు ఖర్చు పెడుతూ...ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ....ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆ సమస్యలను పరిష్క రిస్తూ, పార్టీలో పదవులు ఉన్నా లేకపోయినా,పార్టీ పెరుగుదల కోసం నిరంతరం పార్టీలో పని చేస్తూ,ప్రజా సేవకుడిగా కొందరు గుర్తింపు పొందుతారని అనడంలో సందేహం లేదు.ఈ కోవకు చెందిన నాయకుడే తెలుగుదేశం పార్టీలో అంకేం సురేష్ అని చెప్పవచ్చు.

అంకేం సురేష్ మొదటి నుండి తెలుగుదేశం పార్టీలో చురుకేన కార్యకర్తగా గుర్తింపు పొంది,తాను పార్టీ పెరుగుదల కోసం చేసిన కార్యక్రమాలతో తెలుగుదేశం పార్టీలో యువ నేతగా,తెలుగు యువత అధ్యక్షునిగా రైతు సంఘం నేతగా,ప్రజల గుండెల్లో మంచి గుర్తింపు పొంది,మంచి నాయకుడిగా పేరు గడించారని అనడంలో అతియోశక్తి కాదు.అంకేం సురేష్ గతంలో దేవినేని ఉమామహేశ్వరరావు హయాంలో పార్టీలో పదవులు ఆశించకుండా, ఎంతో ఖర్చు పెట్టి మంచి యువనేతగా గుర్తింపు పొందారు. 2024 సంవత్సరం జరిగిన ఎన్నికల్లో దేవినేని ఉమామహేశ్వరరావు అధికారంలోకి వస్తే,అంకేం సురేష్ కు రాజకీయంగా మంచి రాజకీయ పదవి వస్తుందని పలువురు టిడిపి కార్యకర్తలు భావించారు.ఆ సందర్భంగా దేవినేని కూడా అంకెం సురేష్ కు హామీ కూడా ఇచ్చారు. 2024 సంవత్సరంలో మారిన రాజకీయ పరిస్థితుల రీత్యా....దేవినేని బదులు



వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి టిడిపిలో ఎమ్మెల్యేగా టికెట్ రావడంతో,అంకెం సురేష్ వర్గం మొదట నిరాశ చెందినప్పటికీ..... తర్వాత వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి అంకేం మద్దతు పలికి,వసంత గెలుపుకు తన వంతు కృషి చేశారని చెప్పవచ్చు.అంకేం సురేష్ తో పాటు,సురేష్ సతీమణి ఇందిరా ప్రియదర్శిని సైతం వసంత గెలుపు కోసం ఎన్నికల సమయంలో ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేస్తూ, వసంత గెలుపుకు కృషి చేశారు. వసంత గెలుపొందాక ఒకానొక దశలో......మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి బిసి మహిళకు వస్తుందని,ఇందిరా ప్రియదర్శినికి ఆ పదవి దక్కే ఛాన్స్ ఉందని ప్రచారం జరగడంతో పలువురు టిడిపి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ పదవి ఇందిరా ప్రియదర్శిని కి ఇవ్వడం లేదని చెప్పడంతో......టిడిపి కార్యకర్తలు నిరుత్సాహ పడ్డారు. ఏది-ఏమైనా పార్టీలో నీతి-నిజాయితీతో పని చేసిన నాయకులకు పార్టీ పదవులు దక్కవని నిదర్శనం అంకేం సురేష్ అని పలువురు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.శాసన సభ్యునిగా వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట ఇచ్చాడంటే.....మాట తప్పుడు అనే మాట పార్టీలో నానుడు ఉంది. ఇప్పటి కైనా వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అంకేం సురేష్ కి రాజకీయంగా, సామాజిక న్యాయం చేయాలని అభిమానులు, కార్యకర్తలు కోరుతున్నారు.

3 ఆదివారం మార్చి 30, 2025
Sunday, March 30, 2025
ప్రజాభూమి
ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ,ఓపెన్ ఫోరం

ప్రజా భూమి ముద్దనూరు




స్థానిక ఉపాధి కార్యాలయం ఆవరణంలో ఏపీవో గంగయ్య ఆధ్వర్యంలో శనివారం2023-24 ఆర్థిక సంవత్సరము గ్రామీణ ఉపాధి హామీ పనుల కుగాను సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం జరిగింది. ఈ సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం కు మహాత్మ గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి పిడి ఆదిశేషారెడ్డి హాజరయ్యారు. దాదాపు పది కోట్ల 49 లక్షల నిధుల గాను 1092 పనులు జరగగా ఎస్ఆర్పి కాంతయ్య ఆధ్వర్యంలో డి ఆర్ పి లు ఆడిట్ చేసి శనివారం ప్రజా వేదికలో జిల్లా అధికారుల ముందు పనుల తీరుపై ఉంచిన సమాచారానికి సంబంధిత ఉపాధి వివరణ అయితే సంవత్సర కాలంలో జరిగిన పనులలో మెటీరియల్స్ బిల్లులపై ఎలాంటి సరైన సమాచారం లేకపోవడం గమనార్హం. ఎట్టకేలకు అధికారులు దాదాపు 26000 పైబడి సంబంధిత ఉపాధి సిబ్బంది తదితర అధికారులపై రికవరికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి రామలింగేశ్వర రెడ్డి, ఎంపీడీవో ముకుంద రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసరు మధుసూదన్, సోషల్ ఆడిట్ ఎస్ ఆర్ పి కాంతయ్య, పంచాయతీరాజ్ ఏఈ మునికుమార్, హౌసింగ్ ఏఈ గురురాజ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు, కూలీలు, గౌరవ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దివంగత వైయస్సార్ కు ఘన నివాళులు

ప్రజాభూమి, వేంపల్లె



దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నూతనంగా ఎన్నికైన జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల.రామ గోవిందరెడ్డి ఘనంగా నివాళులర్పించారు. జడ్పీ చైర్మన్ గా ఎన్నికైన నేపథ్యంలో శనివారం ఆయన ఇడుపులపాయను సందర్శించారు. అనంతరం వైయస్సార్ ఘాట్ లోని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద పుష్ప గుచ్చాలను ఉంచి నమస్కరించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బ్రహ్మంగారి మఠం మండలం నుంచి జడ్పిటిసి కి బి ఫారం ఇవ్వడంతో నేను నా స్థానాన్ని గెలుచుకున్నాను అని తెలిపారు. ఇందుకు జిల్లా పరిషత్ చైర్మన్ గా నాకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. 2006 కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీకి బీఫార్మ్ ఇచ్చిన మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆ తర్వాత 2014, 2019 లో రెండు దఫాలుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోరిక మేరకు జడ్పిటిసిగా పదవులు వరించినట్లు చెప్పారు. బ్రహ్మంగారి స్వామి ఆశీస్సులు, గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో జడ్పీ చైర్మన్ పీఠానికి ఓసి జనరల్ రావడం నేను పోటీ చేయడంతో నాకు ఈ అవకాశం కలగడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వలన దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ ఆశీస్సులు పొందేందుకు ఇడుపులపాయకు వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, వైఎస్ఆర్సిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసిలు బయపు రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ రఘునాథరెడ్డి, వేంపల్లి వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాష, వైఎస్ఆర్సిపి నాయకులు ఆగ్రోస్ చెన్న కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నిరసన

ప్రజా భూమి ముద్దనూరు



ఇటీవల కడప జిల్లా, వీరపునాయుని పల్లె మండలం పంచాయతీ కార్యదర్శి ఇంటి పైన జరిగిన దాడికి నిరసనగా, నల్ల బ్యాడ్జీలు ధరించి మండల పరిధి లో పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో ముకుంద రెడ్డికి వినతి పత్రం అందజేస్తూ సంఘీభావం తెలిపారు. ప్రభుత్వ అధికారుల పైన దాడులు చేయడం అమానుషమని దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నా మని ఎంపీడీవో కు వినతిపత్రం ద్వారా తెలియజేశారు.మా నిరసనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించుకున్నారు.

## పేదరిక నిర్మూలనకు సమాజం నుండి సమష్టి కృషి అవసరం

ప్రజాభూమి, పులివెందుల



పేదరిక నిర్మూలనకు సమాజం నుండి సమిష్టి కృషి ఎంతో అవసరమని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, ఆర్డిఓ చెన్నయ్య లు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్డిఓ కార్యాల యం ఆవరణలో ఉగాది పండుగ సందర్భంగా నేడు అమరావతిలో నిర్వహించే పి4 మోడల్ (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమా న్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛ నంగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ కార్యక్ర మంలో పాల్గొనేందుకు పులివెందుల నుంచి అధికారుల బృందం అమరావతికి బయలుదేరు తున్న సందర్భంగా తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, అధికారులతో కలిసి జండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి 4 సర్వే 2047 ఆంధ్రప్రదేశను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవ స్థగా రూపొందించాలనే లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు.రాబోయే 5 సంవత్సరాలలో పేదరిక నిర్మూలన ఒక ప్రధాన అంశంగా నిలుస్తుందన్నారు.ప్రభుత్వం బలమైన సంక్షేమ విధానాన్ని కలిగి ఉన్నప్పటికీ, పేదరిక నిర్మూలనకు సమాజం నుండి సమష్టి కృషి అవసరం అని వారు తెలిపారు.పేదరిక నిర్మూలన కోసం ప్రైవేట్ వనరులను సమీకరించేందుకు జీరో పావర్టీ-పి4 సర్వేను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నజీర్ అహ్మద్, ఎంపీడీవో రామాంజనేయరెడ్డి,ఆర్ ఐ షేక్షావల్లి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరపురాని మహనీయుడు నందమూరి తారకరామారావు

### ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డి

ప్రజాభూమి పులివెందుల టౌన్



తెలుగుదేశం పార్టీ 43వ సంవత్సర పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పులివెందుల నియోజకవర్గం, సింహాద్రిపురం మండలం, బిదినంచెర్ల గ్రామం లో నందమూరి తారక రామారావు విగ్రహానికి తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి టిడిపి నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీ స్థాపించిన గొప్ప నాయకుడు ఎన్టీ రామారావు అన్నారు. పేద ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యం పెట్టిన గొప్ప మహనీయుడు, పార్టీని స్థాపించి 43 సంవత్సరాలు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిపై నిర్లక్ష్యం తగదు-రిజర్వ్ స్థలాలు కబ్జా అవుతున్న చర్యలు శూన్యం

**-పన్నులతో పాటు బకాయిలు వసూలు చేయాలి**

**-అధికారులకు సూచించిన కౌన్సిల్ సభ్యులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పురపాలక సంఘంలో నెలకొన్న నీటి ఎద్దడిపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, ఆయా వార్డుల్లో సమస్యలు ఉత్పన్నమైన వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు అధికారులకు సూచించారు. శనివారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధ్యక్షతన పురపాలక సంఘ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు 11 అంశాలతో కూడిన అజెండాతో పాటు మరో 5 అంశాలతో కూడిన టేబుల్ అజెండాను కౌన్సిల్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతోపాటు మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ పురపాలక సంఘ అభివృద్ధి పైన సాధన నివేదికను సభ్యులకు వివరించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పట్టణ పారిశుద్ధ్యం మెరుగుపరచడంతో పాటు తాగునీటి సరఫరాలో పలు మార్పులను తీసుకువచ్చామన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇంటి పన్నులను వసూలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలను సచివాలయ కార్యదర్శులతో బృందాలు ఏర్పాటు చేసి సకాలంలో పూర్తి చేయించి రాష్ట్రంలోని హిందూపురం పురపాలక సంఘాన్ని ప్రథమ స్థానంలో నిలిపినట్లు వివరించారు. కౌన్సిలర్ ఇర్షాద్ ఇంటి పన్నులు వసూలు చేసినట్లే పురపాలక సంఘ వాణిజ్య భవనాల అద్దెలను వసూలు చేయాలని సూచించారు. అనంతరం అజెండాలోని అంశాలపై చర్చలను ప్రారంభించారు. కౌన్సిలర్ నాగేంద్రబాబు పురపాలక సంఘంలో దినసరి కూరగాయల మార్కెట్ తో పాటు చిన్న పశువులు వాటి తోళ్ల మార్కెట్, పెద్ద పశువులు వాటి తోళ్ల మార్కెట్, పరిగి బస్టాండ్ ఆవరణంలోని ఖాళీ స్థలాల్లో సుంకం వసూలు చేయడానికి బహిరంగ వేలం నిర్వహించి పాటదారులకు అప్పగిస్తున్నారని, అయితే హెచ్చు పాట పాడి దక్కించుకున్న పాటదారులు పురపాలక సంఘానికి చెందించాల్సిన డబ్బులు చెల్లించకపోయినప్పటికీ వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు మాట్లాడుతూ, చిన్న పశువులు వాటి తోళ్ల మార్కెట్, పెద్ద పశువులు వాటి తోళ్ల మార్కెట్ కు సంబంధించి ఎటువంటి బకాయిలు లేవన్నారు. దినసరి కూరగాయల మార్కెట్ కు సంబంధించి గతంలో తీసుకున్న పాటదారులు పూర్తిస్థాయిలో పురపాలక సంఘానికి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించలేదని, చెల్లించని వారిపై కోర్టులో కేసులు వేశామన్నారు. గతంలో వారానికి రెండు సార్లు నీరు వచ్చేవని, ప్రస్తుతం 10 రోజులైనప్పటికీ నీళ్లు రావడం లేదని, వేసవి ప్రారంభంలోనే సమస్య జఠిలమైందని, ప్రత్యామ్నాయ చర్యలను తీసుకోవాలని సూచించారు. దీనిపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు మాట్లాడుతూ, నీటి సరఫరా మోటర్లు మరమ్మత్తుకు గురి కావడంతో నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడిందని, కొట్నూరు వద్ద ఉన్న సంపు ఫిల్టర్ స్టేషన్ లో 10 ఫిల్టర్ బెడ్స్ పనిచేయాల్సి ఉంటే మూడు మాత్రమే పనిచేయడం వల్ల పూర్తిస్థాయిలో నీటి సరఫరా కాలేదన్నారు. ఇవన్నీ కూడా మరమ్మత్తులు చేయించామని, దీంతో రోజుకు 10 ఎం.ఎల్.డి నీటి సరఫరా నుంచి 15 ఎం.ఎల్.డి స్థాయి వరకు పెంచడం జరిగిందని తెలిపారు. దీంతో ఏ వార్డుల్లోనూ నీటి సమస్య రాకుండా సరఫరా చేస్తామన్నారు. పట్టణ శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను చేసి ఎక్కడా ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు వివరించారు. అనుమతులు లేకుండా తీసుకున్న కొళాయిలను తొలగించడానికి చర్యలు తీసుకుంటామని, దీనికి కౌన్సిల్ సభ్యులందరూ సహకరించాలని కోరారు. కౌన్సిల్ ప్రతిపక్ష నేత ఆసిఫ్ మాట్లాడుతూ, గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి హిందూపురానికి పైప్ లైన్ ద్వారా తీసుకొస్తున్న నీటి నిర్వహణ బాధ్యతను ప్రభుత్వానికి అప్పగిస్తే సంవత్సరానికి రూ. 7 కోట్ల వరకు ఆర్థికభారం తగ్గుతుందన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు చైర్మన్ తెలిపారు. కౌన్సిలర్ మహాలక్ష్మి ముదిరెడ్డిపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో నీటి సమస్య ఉందని పైప్ లైన్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. చైర్మన్ రమేష్ కుమార్ ఏఈ జనార్ధన్ కు పాఠశాలను పరిశీలన చేసి పైప్ లైన్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కౌన్సిలర్ షాజియా రహమత్ పురంలో మురుగు కాలువలు అక్కడక్కడ పగిలిపోయాయని దీంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తున్నది, నూతన కాలువలు ఏర్పాటు చేయకపోయినా కనీసం వాటినే మరమ్మత్తు చేయించాలని కోరారు. స్పందించిన కమిషనర్ ఇంజనీర్లకు పంపించి ఎస్టిమేషన్ సిద్ధం చేసి రూ ఒక లక్షలోపు అయితే వెంటనే చేయిస్తామన్నారు. కౌన్సిలర్ రాఘవేంద్ర మాట్లాడుతూ, పట్టణంలో నూతనంగా నిర్మాణం చేసిన వాణిజ్య సముదాయ భవనం, కూరగాయల మార్కెట్ కు నాలుగు వైపులా దారులు ఏర్పాటు చేస్తే కొనుగోలుదారులకు సౌకర్యంగా ఉంటుందని, అదేవిధంగా వ్యాపారులు సైతం అందరూ అద్దెకు తీసుకున్న గదుల్లో వ్యాపారాలను ప్రారంభిస్తారన్నారు. కౌన్సిలర్ శివ మాట్లాడుతూ మున్సిపల్ రిజర్వ్ స్థలాలన్నీ కబ్జా అవుతున్నప్పటికీ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని, కొట్నూరు లో రోడ్డు పక్కన ఉన్నా స్థలం పురపాలక సంఘానికి చెందినదని గతంలో పనిచేసిన కమిషనర్ బోర్డు నాటించారని, ఈ స్థలాన్ని సైతం కబ్జాదారులు కబ్జా చేశారని, దీంతోపాటు సుగూరు వద్ద పురపాలక సంఘ అధికారులు నాటిన బోర్డును సైతం తొలగించి కబ్జా చేసుకుని ఓ వ్యక్తి షెడ్డును నిర్మాణం చేసుకున్నారు. కోట్లాది రూపాయలు విలువచేసే మున్సిపల్ స్థలాలు కబ్జా అవుతున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. దీనిపై కమిషనర్ వారందరూ కోర్టుకు వెళ్లారని వివరించారు. మున్సిపల్ రిజర్వు స్థలాలను కబ్జాదారులు కోర్టులను ఆశ్రయిస్తున్నప్పటికీ మున్సిపల్ స్టాండింగ్ న్యాయావాదులు, ఏజీపీలు కౌంటర్ వేయడంలో సైతం నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. కౌన్సిలర్ రాఘవేంద్ర పట్టణంలో ఎక్కడపడితే అక్కడ తోపుడు బండ్లను ఏర్పాటు చేసుకొని ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ జబీవుల్లా, కౌన్సిల్ సభ్యులతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## వలస కార్మికులకు వేతనాలు చెల్లించిన యాజమాన్యం-కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలో ఉన్న ఓస్వల్ స్మెల్టర్స్ స్టీలు పరిశ్రమలో వివిధ రాష్ట్రాల నుండి పొట్టకూటి కోసం వలస వచ్చినటువంటి కార్మికులను గుత్తేదారుడు ఇక్కడ వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో యాజమాన్యం 28 మంది కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు రూ. 7,26,617 చెల్లించకుండా రోడ్డున పడేసింది. దీంతో ఈ నెల 12వ తేదీన ప్రజాభూమి పత్రికలో వలస కార్మికులు పడుతున్న బాధలను వివరిస్తూ వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ పరిశ్రమను తనిఖీ చేసి వలస కార్మికులందరికీ 8 రోజుల్లో వేతనాలను చెల్లించాలని ఆదేశించారు. లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని యాజమాన్యానికి హెచ్చరికలు జారీ చేశారు. దీంతో యాజమాన్యం దిగివచ్చి కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు అన్నింటిని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసింది. దీంతో తుమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్, వలస కార్మికులు పారిశ్రామిక వాడలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని తమ సమస్యను పరిష్కరించడంతో పాటు వేతనాలు అందించడంలో సహకరించిన ప్రజాభూమికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సమస్యను ప్రజాభూమి దృష్టికి తీసుకెళ్లిన కార్మిక సంఘం నాయకుడు రవికుమార్ కు సైతం వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, కార్మికుల పక్షాన నిలబడి 28 మంది కార్మికులను స్టీల్ పరిశ్రమ యాజమాన్యం పని చేయించుకుని నిర్దాక్షిణ్యంగా అందరిని రోడ్డున పడేసిందని, దీనిపై వారి సమస్యను సమగ్రంగా వివరించి కార్మిక శాఖలో కదలికలను తీసుకొచ్చి వేతనాలు అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు పాల్గొన్నారు.

## పట్టణ వ్యాప్తంగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తాం

### -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలతో పాటు మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం పురపాలక సంఘ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు అధికారులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులుతో కలిసి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం పట్టణానికి వివిధ ప్రాంతాల నుంచి పనుల నిమిత్తం ఎంతోమంది వస్తుంటారని, వారందరి సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయం ముందు, రహమత్ పురం సర్కిల్, పరిగి బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం జరిగిందన్నారు. ఈ చలివేంద్రాలకు అవసరమైన నీటిని పురపాలక సంఘం తరపున




ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జనార్ధన్, శంకర్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, మహాలక్ష్మి, భారతి, అంజలి తదితరులు పాల్గొన్నారు.



## బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగశుభాకాంక్షలు తెలియజేసిన యువ నాయకుడు రితీష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

శ్రీ విశ్వ వసు నామ సంవత్సర తెలుగు ఉగాది మరియు రంజాన్ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో తెలుగు ప్రజలందరూ కలిసిమెలిసి ఈ ఉగాది, రంజాన్ పండుగను జరుపుకోవాలని. ఆ భగవంతుడు అందరికీ సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని కోరారు. అలాగే రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల ప్రజలకు ఉగాది , రంజాన్ పండుగ శుభాకాంక్షలు .ఎంపీపీ చల్లా గంగాదేవి

**-విశ్వ వసునామ సంవత్సర చైత్రమాసం లో మండల ప్రజలు సుభిక్షం గా ఉండాలి.**

ప్రజాభూమి, వేముల

మండలం లోని ప్రజలకు రైతులకు అధికారులకు అనదికారులకు,మండలం లోని ప్రతి ఒక్క కుటుంబానికి విశ్వ వసునామ సంవత్సర చైత్రమాసం ఉగాది మరియు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు లను వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ శనివారం తెలిపారు.వేముల మండలం లోని స్థానిక బచయ్యగారి



పల్లి లో ఎంపీపీ చల్లా గంగాదేవి మాట్లాడుతూ ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ అని, తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవు తుంది అని ,కాబట్టి ఇది తెలుగు వారి పండుగ గా గుర్తింపు వచ్చింది అని అన్నారు. ఈ సందర్భంగా వేముల మండలం లోని ప్రతి ఒక్కరికీ విశ్వ వసునామ సంవత్సర చైత్రమాసంఉగాది శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మండలం లో ఉన్న ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.మండలం లో ఈ విశ్వ వసునామ సంవత్సర చైత్రమాసంసంవత్సరంలో అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు, అవ్వాతాతలు, విద్యార్థులు,రైతులు అందరికీ మంచి జరిగి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు కోరారు.

## వాడవాడలా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని వాడవాడల ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. మండలం లోని కంద్రిక గూడెం, బుట్టాయగూడెం, రెడ్డి గణపవరం, దొరమామిడి, కోయరాజమండ్రి, మంగయ్యపాలెం, అంతర్వేది గూడెం, పలు గ్రామాలలో శనివారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు కంద్రిక గూడెం, బుట్టాయగూడెం గ్రామాలలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన ఘనుడు అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల సర్వతోముఖాభివృద్ధికి స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవ పునరుద్ధరణకే తన జీవితము అంకితం అంటూ అన్న నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీని నారా చంద్రబాబు నాయుడు మహావృక్షంగా విస్తరింపచేశారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీగా, ప్రజా సంక్షేమ పార్టీగా గుర్తింపు తెచ్చుకుందన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ ప్రపంచ స్థాయిలోనే రికార్డులు సృష్టించింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, గద్దె అబ్బులు, మనెల్లి బాలు, దెయ్యాల.కృష్ణమోహన్, బడిశా ముత్యాలరావు, మొడియం సింగరాజు పాయం అరుణ్, మడకం రామకృష్ణ, చిలకమూడి సుధాకర్, నల్లూరి కృష్ణమోహన్, కలగర రాము, కుందుల శ్రీను, మందపాటి మోజేష్, మాటూరు ముసలయ్య, వరకా కృష్ణంరాజు, మాణికుల శ్రీను, పైదా వసంతరావు, సుంకర వెంకట్రావు, ముమ్మడివరపు రమణ పుసులూరి అచ్యుతరావు, గంద్రల జాన్, గన్నిన సత్యనారాయణ, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు



## శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో చండీ హెూమం

భీమవరం ప్రజాభూమి

శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో శనివారం అమావాస్య సందర్భంగా చండీహెూమం నిర్వహించినారు.ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ, వేద పండితులు హెూమం నిర్వహించినారు.55 మంది దంపతులు ఈ హెూమం లో పాల్గొన్నారని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు.

## ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంత జీవనం సాగించాలి.

### జిసిసి డిఎం జి. పార్వతీశ్వరరావు.

ప్రజాభూమి,,బుట్టాయగూడెం.



ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని, ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని జిసిసి డివిజనల్ మేనేజర్ జి. పార్వతీశ్వరరావు అన్నారు. కోట రామచంద్రపురం జిసిసి కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, ఈనెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్న జి. వెంకయ్యమ్మకు శనివారం జిసిసి కార్యాలయంలో వీడ్కోలు సభ, సన్మానం నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన డిఎం పార్వతీశ్వరరావు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాలలో సైతం జిసిసి సొసైటీలో ఎన్నో సేవలు అందించిన వెంకాయమ్మ తోటి ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. ఆమె ఉద్యోగ నిర్వహణలో ఎన్నో ప్రశంసలు పొంది, గణనీయమైన సేవలు అందించారని తెలిపారు. సీనియర్ అకౌంటెంట్ చెరుకూరి రాజయోగి మాట్లాడుతూ వెంకాయమ్మ మార్గదర్శకత్వంలో పనిచేసిన తమకు ఎన్నో విలువైన సూచనలు చేసేవారని కొనియాడారు. ఉద్యోగ విరమణ చేసిన వెంకాయమ్మ మాట్లాడుతూ తన విధి నిర్వహణలో ఎంతోమంది అధికారులు,తోటి ఉద్యోగు లు తనకు సహకరించారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకాయమ్మను పూలమాలలు దృశ్యాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ఉప సర్పంచ్ రామన కోటేశ్వరరావు, ఎం ఎల్ ఎస్ ఇన్చార్జి బానోతు అర్జునుడు, డిపోలకు చెందిన సేల్స్ పర్సన్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వేలం పాటద్వారాచంద్రగిరి పంచాయతీకి రూ"34, 07,000/- లు ఆదాయం..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి గ్రామ పంచాయతీలో శనివారం సర్పంచ్ రూపా రామూర్తి అధ్యక్షతన ఇన్ చార్జ్ ఈఓ వెంకటరత్నం నాయుడు ఆధ్వర్యంలో పంచాయతీలోవ వారపు సంత,జంతు వధశాల,ప్రైవేట్ బస్టాండ్ కువేలంపాటనిర్వహించారు. సర్కారు వారి పాట తగ్గింపు విషయంలో వేలంలో పాల్గొనే గుత్తేదారులుకాకుండా ఇతరుల జోక్యంతో ఇంచార్జ్ ఈవో వెంకటరత్నం నాయుడు కు స్వల్ప వాగ్వివాదం తో పంచాయతీ వేలంపాటలు ప్రశాంతంగా జరిగాయి. ప్రధానంగా చంద్రగిరి వారపు సంత సర్కారు వారి పాట 24 లక్షల రూపాయలతో మొదలుకాగా గుత్తేదారులైన కాపు వీధి సునీల్, సాయి చరణ్ పాటలో పాల్గొనగా కాపు వీధి సునీల్ 24,04,000/- రూపాయలకు హెచ్చు పాటదారుడుగా నిలిచి వారపు సంత గేటు వసూలను సొంతం చేసుకున్నాడు. ప్రైవేట్ బస్టాండ్ పాట కు గుత్తేదారులుగా గురువారెడ్డి, వెంకటరెడ్డి, రమేష్ బాబులు పాల్గొనగా సర్కారు వారి పాట 7,59,000/- వేల రూపాయలతో పాట మొదలు కాగా గుత్తేదారులు ఎవరూ ఆసక్తి కనపరచలేదు. జంతు వధశాల కు పోటాపోటీగా వేలంపాట జరిగింది. సర్కారు వేలంపాట 1.20 లక్షలతో ప్రారంభం కాగా దీనికి గౌస్ బాషా, నవీన్ రెడ్డి, గురువారెడ్డి, మహమ్మద్ బాషా లు గుత్తేదారులుగా పాటలో పాల్గొన్నారు. ప్రధానంగా నవీన్ రెడ్డి, గురువారెడ్డి, మహమ్మద్ భాష ల మధ్యనే పోటాపోటీగా సాగిన ఈ వేలం చివరగా 2,42,000/- లు హెచ్చు పాటదారుడుగా మహమ్మద్ భాషా జంతువదశాల వేలంపాటను దక్కించుకున్నారు.అనంతరం ప్రైవేట్ బస్టాండ్ వేలంపాటను వెంకటరెడ్డి 7,62,000/-రూపాయలకు హెచ్చు పాట దారుడుగా నిలిచి దక్కించుకోవడం జరిగింది. 01.04.25 వ తేదీ నుండి 31.03.26 వ తేదీ వరకు గుత్తేదారుల గేటు వసూలు చేసుకోవచ్చని వారు పాడిన మొత్తం వారం లోపల ఒకేసారి చెల్లించాలని ఈవో వెంకటరత్నం నాయుడు తెలిపారు.

## ఉన్నత న్యాయస్థానం జోక్యంతో సజావుగా ఎన్నికలు:

ప్రజాభూమి,రామచంద్రాపురం



ఈనెల 27న తిరుపతి లో ఎంపిపి ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగాలని హైకోర్టు నందు రిట్ పిటీషన్ (%బొ% 7820/2025) వేసి లంచ్ మోషన్ మూవ్ చేయడం జరిగినది న్యాయవాది పసుపుల సుధాకర్ రెడ్డి ఎన్నికల్లో అవకతవకలు పాల్పడతారని ఇలాగే తిరుపతి కార్పొరేట్ ఎన్నికల్లో కూడా 47 వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు ను కిడ్నపులు చేసి భయభ్రాంతులకు గురి చేసి ఒక్క కార్పొరేటర్ ఉన్న టీడీపీ వ్యక్తిని మేయర్ గా ఎన్నుకోవడం జరిగినదని న్యాయస్థానానికి తెలియజేశారు వైయస్సార్ సిపి ఎంపీటీసీలకు రక్షణ కావాలని ఉన్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించాను అని తెలిపారు శనివారం రామచంద్రాపురం మండల కేంద్రము లో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానం జోక్యం చేసుకొని ఎంపీటీసీలకు కోరినంత భద్రత కల్పించాలని పోలీసులకు ఉత్తర్వులు జారీచేశారు దీంతో న్యాయం స్థానం ఆదేశాలు మేరకు పోలీసులు రక్షణ కల్పించడంతో తిరుపతి మండల ప్రజా పరిషత్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఈ ఎన్నికలు సజావుగా జరగడానికి సంహరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు

## జన సామూహిక నుండి పుట్టినది టిడిపి- 43వ ఆవిర్భావ దినోత్సవం

### టిడిపి జిల్లా ఏలూరు పార్లమెంటు రైతు ఉపాధ్యక్షులు - సోమ సుందరం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జన సామూహికము నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఏలూరు జిల్లా రైతు ఉపాధ్యక్షులు ఉండవెల్లి స్వామి సుందరం అన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర. ఇది కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదు. తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికింది. నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరింది. నారా లోకేష్ ఆ వెలుగు మసకబారకుండా మరింతగా వన్నె తెస్తున్నారు.ఎన్నో సవాళ్లు, ప్రతికూల పరిస్థితులకు తట్టుకొని మనుగడ సాగించడం తెలుగుదేశం పార్టీకే చెల్లింది. అందుకు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వేసిన పునాది, చంద్రబాబు దానిని పటిష్టం చేసిన వైనం అందుకు ప్రధాన కారణం. తెలుగునేలపై అతిపెద్ద సైన్యం తెలుగుదేశం పార్టీ స్వంతం అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ వారి గూడెం పంచాయతీ సర్పంచి వెంకటేశ్వరరావు, జంగారెడ్డి గూడెం పొగాకు బోర్డు మాజీ మెంబర్ పిన్నమనేని శ్రీనివాసరావు, స్వర్ణ వారి గూడెం పంచాయతీ టీడీపీ అధ్యక్షులు ఈడుపుగంట అచ్యుతరావు, పోలవరం మార్కెట్ కమిటీ మాజీ నెంబరు ఎండ్రప్రగడ నారాయణరావు, పిన్నమనేని నాగేశ్వరరావు, బిక్కిన సత్యనారాయణ, కలగర బుల్లి రాజు, ఎండ ప్రగడ వీర్రాజు, కలగర కృష్ణ, కొఠారి రాఘవులు, పిన్నమనేని రమేషు, మొడియం నాగు తదితరులు పాల్గొన్నారు. జీలుగుమిల్లి మండలంలోని 12 పంచాయతీలలో టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంకంపాలెం సర్పంచి బుద్ధ జగ్గారావు, ఎంపీటీసీ నాలి శ్రీను, తాటి ఆకుల గూడెం సర్పంచ్ వనమా రాంబాబు, జీలుగుమిల్లి మండల టిడిపి అధ్యక్షులు గూడవల్లి సాయి, కామయ్యపాలెం, రాచన్నగూడెం, దర్భ గూడెం, పి రాజవరం, కామయ్య పాలెం తదితర గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా తెలుగుదేశం 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వేలేరుపాడు



మండలంలోని వాడవాడలా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా మండల పార్టీ కార్యాలయంలో,ఎన్టీఆర్ మినీ స్టేడియంలో, ఎస్సీ కాలనీ, ఎర్ర బోరు, భూదేవి పేటలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ పార్టీ జెండాని ఆవిష్కరిస్తూ, పార్టీ స్థాపించిన శ్రీ నందమూరి తారక రామారావు ని స్మరిస్తూ నినాదాలతో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

### తెలుగుదేశం తోనే పేదల గృహాల్లో వెలుగులు.

### బొరగం శ్రీనివాసులు

రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నప్పటికీ ఒక్క తెలుగుదేశంతోనే రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో వెలుగులు నిండాయని ఏపీ ట్రైకర్ చైర్మన్ పోలవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బొరగం శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని మద్దిగట్ల గ్రామంలో గ్రామస్తులు తెలుగుదేశం పై అభిమానంతో ఏర్పాటుచేసిన నూతన జెండా దిమ్మను ఆవిష్కరించారు. ఈ పతాక ఆవిష్కరణ సందర్భంగా బరగం ప్రసంగిస్తూ, కేవలం పేదల కోసం పేదల అభ్యున్నతికై ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించిన మహా నాయకుడు నందమూరి తారక రామారావు వేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పోలవరం ముంపులోని నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం జరిగేది జరిగింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనేని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కేవలం 1,15,000 ఎకరా భూమికి కట్టి అందులోనే బ్యాంకు రుణాలను జమ చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందేనని, తదుపరి చంద్రబాబు నాయుడు అదే ఎకరా భూమికి పదిలక్షల 80 వేల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. మెరుగైన కాలనీ నిర్మాణాలు చేపట్టిన ఘనత చంద్రబాబునాయుడు దేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం సైతం కేవలం నిర్వాసితుల సంక్షేమమే ముఖ్యంగా పేర్కొంటూ పునరావాస కాలనీలు అన్ని వసతులతో నిర్మించాకే ముంపు బాధితులను తరలించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు, నాయకులు కొమ్మన్న వెంకటేశ్వర్లు, ఆకుల దొరబాబు, పసుపులేటి లక్ష్మయ్య, రాధాకృష్ణ, కురిమల్ల సుధాకర్, ఇంకా మరి ఎంతో మంది నాయకులు ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## ఘనంగా టిడిపి 43వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

ప్రజా భూమి, రామచంద్రపురం





రామచంద్రాపురం మండలం నడవలూరు, ఎన్.ఆర్ కమ్మపల్లి గ్రామంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానినడవలూరు, ఎన్.ఆర్ కమ్మపల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు.తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి.....కూటమి ప్రభుత్వం నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని.నడవలూరు గ్రామంలో సుమారు 6లక్షల 30 వేల రూపాయలతో ఏర్పాటు చేసినRO వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే .తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం...పార్టీ సాధించిన ప్రతి విజయం వెనుక కార్యకర్తల కష్టం ఉంది.చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని .అనంతరం రామచంద్రాపురం మండలం నడవలూరు,ఎన్.ఆర్ కమ్మపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో 43వ ఆవిర్భావ దినోత్సవం వేడకల్లో ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ పేద వారికి 2 రూపాయల కిలో బియ్యం,ఆడవారికి ఆస్థిలో సమాన హక్కు చట్టాన్ని,30 రూపా యలతో పింఛను తీసుకువచ్చిన ఘనత నందమూరి తారకరామా రావు గారనీ అన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశ పెట్టారు.చెప్పిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కొనియాడారు. నడవలూరు గ్రామాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధ చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని . స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయం ఉపాధి అవకాశాలలో భాగంగా మేడట విడతలో సుమారు 50 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రగిరి లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..!

ప్రజా భూమి, చంద్రగిరి



తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో పురుడు పోసుకుని ఆరు నెలల్లోనే అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు, చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గౌస్ బాషా, సీనియర్ నాయకులు వీరంగారి రమేష్ రెడ్డి, ఈశ్వరవాక శివ కోటీశ్వర రెడ్డి, ముడి పల్లి సురేష్ రెడ్డి, ఎజి పల్లి బాల, నాగరాజ నాయుడు, ప్రభాకర్ నాయుడు, ప్రవీణ్ రాయల్, సక్కూరి ధనంజయ రెడ్డి, వినోద్ రెడ్డి, మనోహర్, హరి, గ్యాస్ నాగరాజ నేతృత్వంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైగా బడుగు, బలహీన వర్గాలకు పార్టీ అండగా నిలిచిందని, ఓటర్లుగా మిగిలిపోయిన అనేక సామాజిక తరగతులను అధికారానికి చేరువ చేసిందన్నారు. 42 ఏళ్లుగా పసుపు జెండా భుజాన మోస్తున్న కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పెట్టనికోటని నాయకుల కొనియాడారు. ఎన్టీఆర్ పాలనలో రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిహక్కు, కరణాలు, మునసబు, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేయడం వంటి సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లను తొలిగా ప్రారంభించింది టీడీపీయే అని పేర్కొన్నారు, ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం, మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనతా టీడీపీ సొంతమన్నారు, తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ, విజయవాడలో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఇవన్నీ టీడీపీ హయాంలో పురుడుపోసుకున్నవే గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు తో ఎం ఎల్ ఎ పులి వర్తి నాని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు క్రుషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య సీనియర్ నాయకులు సతీష్, విసిరి పాటి శంఖర్, గురవారెడ్డి, మండే రావు, నాయుడమ్మ, సుబ్రహ్మణ్యం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలోపాలిసెట్ ప్రవేశ పరీక్షకుప్రభుత్వపాలిటెక్నిక్ యందు ఉచిత శిక్షణ..!

ప్రజాభూమి, చంద్రగిరి:

పదవ తరగతి తరువాత పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం పాలిసెట్-2025 పరీక్షను ఏప్రిల్ 30వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ మండలి నిర్వహిస్తుంది. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణా తరగతులను ప్రభుత్వ పాలిటెక్నిక్, చంద్రగిరి యందు ఏప్రిల్ 2 వ తేదీ నుండి ఏప్రిల్ 28వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అందిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్. సుకుమార్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఇంగ్లీష్ మరియు తెలుగు మాధ్యమాలలో ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలిసెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 15వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. విద్యార్థులు తమ పదవ తరగతి హాల్ టికెట్, ఆధార్ కార్డు, తమ మొబైల్ ఫోన్ తో పాటు ఓసి, బిసి అభ్యర్థులు రూ. 400/- మరియు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ. 100/- రుసుముతో సమీపంలోని పాలిటెక్నిక్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. తదుపరి వివరాలకు జనరల్ సెక్షన్ విభాగాధిపతి డాక్టర్ టి. నరసింహారెడ్డి ని 8019729162 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

# ఏలేశ్వరంలో బొదిరెడ్డి గోపాలకృష్ణ మూర్తి నారా స్వామి గొల్లపల్లి బుజ్జి డాక్టర్ ఎస్ విజయ్ బాబు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో ఉన్న మసీదులో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి పట్టణ టిడిపి నాయకులు బొదిరెడ్డి గోపి, వంగా ది నారాయణస్వామి,ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,డాక్టర్ విజయ్ బాబు టిడిపి పార్టీ శ్రేణులతో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు టిడిపి శ్రేణులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులతో ప్రత్యేక ప్రార్ధనలు,ఇఫ్తార్ విందులో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమ నిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాసం ఉండి అల్లాహ్ కృపకు పాత్రులవు తారని మరియు క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని వారు తెలిపారు.ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్ధనలు జరుపుతారని,మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని బొదిరెడ్డి గోపి తెలిపారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆరోగ్యం కుదుటపడాలని ప్రత్యేక ప్రార్ధనలు చేయాలని ముస్లిం సోదరులను బొదిరెడ్డి గోపి కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువు షేక్ దిల్బర్ హుస్సేన్,మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు,కౌన్సిలర్లు పెంద్ర శ్రీను,కోనాల వెంకట రమణ,ఎండగుడి నాగబాబు, పలివెల శ్రీనివాస్,జిగటాపు సూరిబాబు,చిక్కాల లక్ష్మణరావు,బుద్ధ ఈశ్వరరావు,ధనేకుల భద్రరావు,షేక్ ఇమ్రాన్,పలువురు టీడీపీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా సకురు గుర్రాజు

ప్రజా భూమి శంఖవరం



ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్సీపీ అనుబంధ విభాగల అధ్యక్షులని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో శుక్రవారం పార్టీ అధిష్టానం ప్రకటించింది.అందులో భాగంగా వైయస్సార్సీపీ యూత్ విభాగం అధ్యక్షుడిగా శంఖవరం మండలం వజ్రకూటం గ్రామానికి సకురు గుర్రాజుకి మాజీ మంత్రి,వైయ స్సార్సీపీ నేత ముద్రగడ పద్మనాభం, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అవకాశం కల్పించారు.పార్టీ ఆవిర్భావం నుండి వైసిపిలో క్రమశిక్షణతో మెలుగుతూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన సకురు గుర్రాజుకి యూత్ అధ్యక్ష పదవి లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు.తమ వజ్రకూటం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మా గ్రామ సర్పంచ్ గుర్రాజుకి పార్టీ పదవి లభించడంతో గ్రామంలో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా సకురు గుర్రాజు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్రెడ్డికి,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంకి, నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుకి రుణపడి ఉంటానని, రాబోయే ఎన్నికల్లో నియోజవర్గంలో వైసీపీ జెండా ఎగురవేసేలా తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్బంగా వాడవాడలా పార్టీ జెండా ఎగరవేసిన టిడిపి శ్రేణులు






ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన 43 వసంతంలో గడిపినందున ఆ పార్టీ శ్రేణులు ఊరు వాడల్లో ఘనంగా శనివారం నిర్వహించారు. ప్రతిపాడు ఎమ్మెల్యే వరుకుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో టిడిపి పార్టీ శ్రేణులు 43వ తెలుగుదేశం పార్టీ అనుభవ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు మీసాల రాజు కూడా పార్టీ జెండాను ఎగరవేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టిడిపి నాయకులు బొద్దిరెడ్డి గోపి మూది నారాయణస్వామి తదితర నాయకులతోపాటు స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ వద్ద వైభోగుల సుబ్బారావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు కార్యకర్తలు టిడిపి జెండా ఎగురవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. అలాగే రాయవరం గ్రామంలో పార్టీ నాయకులు కర్రి సూర్యప్రకాశ్రావు కర్రి సుబ్బారావు పార్టీ జెండాని ఆవిష్కరించారు.

# గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి..ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉదయం కాకినాడ జిల్లా హౌసింగ్ పీడీ ఎన్ వివి సత్యనారాయణ ఆధ్వర్యంలో జగ్గంపేట,కిర్లంపూడి, గండేపల్లి మండలాల లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపీఎం లు, హౌసింగ్ సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎసి, బిసి గృహాల లబ్దిదారులకు అదనపు ఆర్ధిక సహాయం అందజేసేందుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే గృహాల నిర్మాణంలో ఉన్న వారికి అదనంగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఎస్సీ, బిసి లబ్దిదారులకు రూ.50వేలు, ఎస్టి లబ్దిదారులకు రూ. 75వేలు, ఎస్టీలలో అట్టడుగున జీవిస్తున్న (పివిటిజి) వార్కి రూ. లక్ష అదనపు ఆర్ధిక సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే అందిస్తున్న రూ.1.8 లక్షల యూనిట్ వ్యయానికి అదనంగా ఈ అదనపు ఆర్ధిక సహాయం గృహ నిర్మాణ లబ్దిదారులకు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్, కిర్లంపూడి ఎంపీడీవో హరికృష్ణ,పెద్దాపురం హౌసింగ్ ఈఈ కెవిఆర్ గుప్తా, హౌసింగ్ డిఈ వేణుగోపాలస్వామి, జగ్గంపేట హౌసింగ్ ఏఈ టీ శేఖర్, ఏపీఎం లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు..




# ఆదిత్య యూనివర్సిటీ లో విజయవంతంగా ఎచీవర్స్ డే వేడుకలు.

ప్రజాభూమి గండేపల్లి.

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీ లో 2024-25 విద్యా సంవత్సరం లో ఫైనల్ ఇయర్ చదువుతూ వివిధ కంపెనీ లలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బి.టెక్ పట్టా తో పాటు మంచి కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం అనేది ఆదిత్య ఆశయం ఆ విధంగా విజయం పొందిన విద్యార్థినీ ,విద్యార్థులు తల్లిదండ్రులకు ఆదిత్య యాజమాన్యం వినూత్న రీతిలో అభినందన పూర్వక సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థలు నాలుగు దశాబ్దాలుగా కె.జి.నుండి పి.జి వరకు నాణ్యమైన క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల,తల్లిదండ్రుల మన్ననలను,విశ్వాసాన్ని పొందుతూ రాష్ట్రంలోని విద్యార్థుల కాకుండా దేశ,విదేశాలలో గల ఎందరో విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ఇవ్వడమే కాకుండా మంచి కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగాలు కూడా పొందేలా చేసి వారి జీవితాలకు బంగారు బాటలు వేస్తూ ముందుకు సాగుతుంది. ఇంజనీరింగ్ లో ప్రవేశించిన నాడు అన్న మాట ప్రకారం బి.టెక్ పట్టా తో పాటు మంచి సంస్థ లో ఉద్యోగ నియామక పత్రాలతో బయకు పంపిస్తామని మాటను నిజం చేస్తూ అందుకు తమ వంతు సహకారాన్ని అందించిన విద్యార్థుల



తల్లిదండ్రులను అభినందిస్తూ విన్నూత్నంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించాలనే కృతనిశ్చయంతో మా సంపూర్ణ కృషి కల్పిస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 2700 మంది ఉద్యోగాలుసాధించారని, అందు అత్యుత్తమ వార్షిక వేతనం 52 లక్షలు,45 లక్షలు,35 లక్షలు వంటి ప్యాకేజీలతో విద్యారులు ఎంపిక కావడం ఆనందదాయకం అని సతీష్ రెడ్డి అన్నారు. అనంతరం వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరిస్తూ యాజమాన్యం తరపున ప్రశంసా పత్రం,జ్ఞాపిక ,దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లితండ్రులు మాట్లాడుతూ తమ చిన్నారులను ఆదిత్య విద్యాసంస్థల పై ఎంతో నమ్మకంతో చేర్పించినందుకు మా చిన్నారులకు వెలకట్టలేని క్రమశిక్షణతో కూడిన విద్య ను అందించడమే కాకుండా బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ మంచి వార్షిక ఆదాయం తో కూడిన ఉద్యోగం అందించిన ఆదిత్య యాజమాన్యం వారికి ముఖ్యంగా ఎన్నో కుటుంబాలలో ఉగాది కాంతులు నింపిన సతీష్ రెడ్డి గారికి ఎంతో రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో. ఛాన్సలర్. డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్,ప్రో. వైస్ ఛాన్సలర్. డా. ఎస్.రమాశ్రీ,రిజిస్ట్రార్ డా. జి. సురేష్, ప్రిన్సిపాల్ డా. ఏ. రమేష్, ఆదిత్య టెక్నికల్ హబ్ సి.ఈ.ఓ. బాబ్జి నీలం వివిధ విభాగాల డీన్ లు వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది ప్లేస్ మెంట్ విభాగం సిబ్బంది. విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.




# జగ్గంపేటలోఘనంగా తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళి అర్పించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట




తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జగ్గంపేట నియోజకవర్గంవ్యాప్తంగా ఆనందో ఉత్సాహల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి 43 కేజీల భారీకే కట్ చేశారు. అనంతరం జగ్గంపేట కూడలిలో నూతన పార్టీ స్థూపాన్ని ఏర్పాటు చేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ను కాకినాడ రోడ్ లోని స్మారక మందిరం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు స్వీట్లుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఎన్టీఆర్ 1982 మార్చి 29న ఆవిర్భవించిన టీడీపీ 43 వసంతాలు పూర్తిచేసుకొని శనివారం 44వ ఏట అడుగుపెడుతోంది అని ఈ 43 ఏళ్ల ప్రస్థానంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులోనూ.. అధికారంలో లేనప్పుడు ప్రజల సమస్యలపై వారి పక్షాన నిలబడటంలోనూ ప్రత్యేక ముద్ర వేసుకుంది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పెద్దఎత్తున జరిగింది. కూడు గుడ్డ, నీడ నినాదంతో తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ కే చెందుతుందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టరాంబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, మండపాక అప్పన్న దొర, బోది రెడ్ల సుబ్బారావు పిలా మహేష్, బోండా శ్రీనుబాబు, బోండా రాజేష్, బద్ది సురేష్, కొండ్రోతు శ్రీను, నాండ్ల చిరంజీవి, దేగల సత్తిబాబు, సూతి శ్రీను, కోడూరి రమేష్, సాంబ బత్తుల చంద్రశేఖర్, ఎస్వీ ప్రసాద్, ఎండి కాజా, ఉప్పలపాటి బుల్లి అబ్బులు, ముక్క పాలు బాబు, రిస్ రమణ, కుప్పతారావు, తదితరులు పాల్గొన్నారు.



# భర్త ఆచూకీ తెలపాలంటూ పోలీస్ స్టేషన్ లో మహిళ అవేదన..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

రాజవొమ్మంగి ఫారెస్ట్ అధికారులు తన భర్తను అక్రమ నిర్బంధం లో ఉంచి ఆచూకీ తెలియకుండా చేశారని శుక్రవారం రాత్రి ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో మహిళ వాపోయింది. ఈ సంఘటనకు సంబంధించి ఆ అందించిన వివరాలు ఎలా ఉన్నాయి. ఏలేశ్వరం మండలం కంబాలపాలెం గ్రామానికి చెందిన సిరుబోతుల రామకృష్ణపై ఫారెస్ట్ అధికారులు తప్పుడు కేసు బనాయించి ఈ నెల 15వ తేదీ నుండి ప్రతీ రోజు పిలిపించి చేయని పనిని ఒప్పుకోమంటూ తన భర్తను చిత్ర హింసలకు గురిచేసారంటూ బాధితుడి భార్య లక్ష్మి పార్వతి ఆవేదన వ్యక్తం చేస్తూ బోరున విలపించారు. ఈ నెల 26వ తేదీ నుండి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉషారాణి,ఆమె భర్త వారి అనుచరులు నా భర్తను కనపడనివ్వకుండా చేశారని ఆరోపించింది. దీనిపై తన భర్త ఎక్కడ వున్నాడో తెలియక ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో ఈ నెల 28 న హెబియస్ కార్పస్ పిటిషన్,(8394/2025) దాఖలు చేసింది.దీనిపై ఫారెస్ట్ అధికారికి హైకోర్టు నుండి ఫారెస్ట్ రెంజర్ ఉషారాణికి,పోలీసులకుబాధితుడును వచ్చేనెల 1వ తేదీన హైకోర్టుకు హాజరుపరచాలని నోటీసులు జారీ చేశారని తెలిపింది.దీనిపై ఈ నెల 28న అనగా శుక్రవారము సాయంత్రం 5,6గంటల ప్రాంతంలో హెబియస్ కార్పస్ పిటిషన్ ఫైల్ చేశామని కక్షతో పరిమితదకలో మా వద్దకు రేంజర్ ఉషారాణి తమ భర్త మరియు సిబ్బంది వచ్చి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేసారని బాధితుడి భార్య లక్ష్మీపార్వతి తెలిపింది.నా భర్తను వదలాలంటే నన్ను ఖాళీ పేపర్ పై సంతకం చేయమని బలవంతంగా సంతకం పెట్టించుకున్నారని తెలిపింది. నాకు నమ్మకం తోచక ఏలేశ్వరం పోలీసు స్టేషన్ కు నిన్నటి రాత్రి వచ్చామని, గిరిజన సామాజిక వర్గానికి చెందిన మహిళనైన నన్ను అర్ధరాత్రి రెండు గంటల వరకు స్టేషన్లోని పడికాపులు కాచానని ఆవేదన వ్యక్తం చేసింది. తమకు న్యాయం చేయాలని నా భర్తను నా దగ్గరికి పంపించాలని ఈ సందర్భంగా మీడియా ముఖంగా తాను మాట్లాడలేని స్థితిలో ఉండటం చేత బాధిత మహిళ చెల్లి మీడియాతో వ్యక్తపరిచింది.స్థానిక ఎస్ఐ రామలింగేశ్వరరావు మహిళ ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టారు

# గండేపల్లి లో బాబు జగజీవన్ రామ్ మెమోరియల్ ఓపెన్ వాలీబాల్ పోటీలు

ప్రజా భూమి గండేపల్లి.

మండల కేంద్రమైన గండేపల్లి లో అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ మెమోరియల్ ఓపెన్ వాలీబాల్ పోటీలు నేటి నుంచి అనగా 29 నుండి రెండో తేదీ వరకు సుమారు 20 టీములు ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఐదో తేదీ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జన్మదినం పురస్కరించుకుని ఈ పోటీల్లో గెలుపొందిన





టీములకు బహుమతులు స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అందిస్తారని అరుంధతి సంఘం సభ్యులు తెలిపారు. మొదటి బహుమతి 25000 రెండో బహుమతి 15000 మూడో బహుమతి పదివేలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# గండేపల్లి మండలంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి గండేపల్లి.


గండేపల్లి మండలం సింగరంపాలెం , గండేపల్లి, మురారి, ఎన్టిరాజపురం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గండేపల్లి మండల సింగరంపాలెంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కిన నాగేశ్వరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. గండేపల్లి లో గ్రామ పార్టీ అధ్యక్షులు యలమాటి కాశి , బొల్లం రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఎగురవేశారు, మురారి గ్రామంలో జాస్తి వసంత్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంపాటి రాజు, చాగంటి సత్యనారాయణ, పైల వెంకన్న, చిటికెలు కన్నబాబు, అక్కిన సుదర్శన్ రావు, అక్కిన రాంబాబు ,అక్కిన రామకృష్ణ బోళ్ల చంద్రరావు బోళ్ళ సతీష్ బోళ్ల దొరబాబు, కుక్కల రమేష్ కుక్కల సురేష్ నరం నాగేశ్వరరావు రాండి మనీష్ బాదిరెడ్డి దేవుడు మినుమిర్తి దుర్గయ్య గంపల నాగన్న గంపల పాప వడ్లపాటి నరసింహం ఇస్సాబు దుర్గాప్రసాద్ ఇస్సాబు నల్లబ్బులు తదితరులు పాల్గొన్నారు




# బొలెరో వాహనం పైనుంచి పడి హమాలీ (కూలీ) మృతి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మిరపకాయలు బస్తాలను బొలెరో వాహనం పై లోడు చేసుకొని వస్తున్న వాహనం పైనుంచి పడి హమాలీ (కూలి) మృతి చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శ్రీరామగిరి గ్రామం నుంచి ఒక బొలెరో వాహనం మిరప కాయలు బస్తాలను లోడు చేసుకొని, జట్టు కూలీలను వాహనం పైన ఎక్కించుకుని వస్తుండగా, వడ్డిగూడెం కాలనీ గ్రామానికి చెందిన మృతుడు ముత్యాల నాగేశ్వరరావు (51) ఫోనులో మాట్లాడుతూ ఉన్నాడు. ఈక్రమంలో రేఖపల్లి ఊరు చివర రాజులు బండ దగ్గరకు వచ్చేసరికి అదుపుతప్పు వాహనం పైనుంచి కింద పడిపోయాడు. దీంతో మృతుడి తలకు బలమైన గాయం ఐంది. హుటాహుటిన తోటి కూలీలు ముందుగా రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకు వెళ్ళి, అక్కడినుంచి కోతులగుట్ట ప్రభుత్వ వైద్యశాలకు తరలించే సరికి అప్పటికే మృతి చూసినట్లు శుక్రవారం వైద్యులు తెలిపారు. ఈమేరకు పోలీసులు శనివారం కేసునమోదు చేసి, కోతులగుట్ట వైద్య శాల వద్ద పోస్ట్ మార్టం నిర్వహించి, దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య నాగమ్మ, పెళ్ళిళ్లు అయిన ముగ్గురు కొడుకులు ఉన్నారు. నాగేశ్వరరావు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.





# ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై శిక్షణ

ప్రజాభూమి ,కాజులూరు.



మండల ప్రజాపరిషత్ నందు ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్ ధనలక్ష్మి విచ్చేసి ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ సహాయకులకు, డ్వాక్రా సంఘాలకు సంయుక్తంగా శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకుని ఆరోగ్యవంతమైన పంటలను పండించే విధంగా వ్యవసాయ సహాయకులు తగు సూచనలు చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎపిఎం సురేష్ , ఐసిఆర్పి సత్యవతి, వ్యవసాయ సహాయకులు,డ్వాక్రా సంఘాల విఓఎలు లు,ఎపిసిఎన్ ఎఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బోస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.



ప్రజాభూమి, రామచంద్రపురం.

కె.గంగవరం మండలం పామర్రు, అముజూరు గ్రామల్లో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన చేతులు మీదుగా శంకుస్థాపన చేసారు .కె. గంగవరం మండలం పామర్రు గ్రామంలో ఎస్సీ పేట అంబేద్కర్ కాలనీ లో, అదేవిదంగి అముజూరు గ్రామంలో ఎస్సీ, రజక పేటలలో సీసీ రోడ్డు నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆయన తనయుడు డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు, రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ ఈ కార్యక్రమానికి హాజరై శంకుస్థాపనలు చేసారు. తొలుత పామర్రు గ్రామం అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం పామర్రు అముజూరు గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల కన్వీనర్ పెట్ట శ్రీను , మండల ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు ,పామర్రు ఎంపీటీసీ సాధే కపిల్ ,అముజూరు సర్పంచ్ నానవరపు కల్యాణి శ్రీనివాస్ , పాణింగపల్లి సర్పంచ్ చీకట్ల సునిత గోపాలం,ఎంపీటీసీ నీతిపూడి మధుబాల వెంకటరావు , చిట్టూరి చిన్ని ,వల్లభరెడ్డి చిన్ని , పెంకే రవిచంద్ర,మెడిశెట్టి శ్రీనివాస్,తాడి నాగరాజు,గేద్దడ సతీష్ బాబు,గుత్తుల పోతురాజు, మెడిశెట్టి గోవిందరాజు, పట్టా రాజేష్, పట్టా గన్నియ్య,కడలి కృష్ణ, ఎస్సీ,బీసీ సంఘాల పెద్దలు,నాయకులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# విలేకరులపై దాడులు అరికట్టాలి

## పిసిసి సభ్యులు రుద్ర రాజు గోపాల కృష్ణంరాజు

ప్రజాభూమి అమలాపురం



రాష్ట్రంలో విలేకరులపై జరుగుతున్న దాడులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరికట్టి మరలా ఇటువంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని పి సి సి సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఉన్న విలేకరుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవలసి వుందన్నారు. వారందరికీ ఇంటి స్థలంతో పాటు ఇల్లు కూడా నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడంలో విలేకర్ల పాత్ర ఎంతగానో ఉపయోగపడుతుందని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విలేకరుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని ఇళ్ల స్థలాలు కేటాయిం చిందన్నారు. సీనియర్ జర్నలిస్టు లకు పదిహేను వేల రూపాయలు పింఛను ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విలేకరుల సమస్యలపై దృష్టి పెడతామని గోపాల కృష్ణరాజుఅన్నారు.

# అమలాపురం లయన్స్ క్లబ్ 56 వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాభూమి అమలాపురం




అమలాపురం లయన్స్ క్లబ్ స్థాపించి 56 సంవత్సరాలు ముగిసిన సందర్భంగా అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ రవణం వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో వేడుకల ఘనంగా నిర్వహించారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ లైన్ ఈశ్వర్ కుమార్ అధ్యక్షతన పట్టణంలో గల కామాక్షి పీఠం లూయిస్ అంధుల పాఠశాల నందు శనివారము పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవణం వేణు గోపాల రావు, లయన్స్ క్లబ్ ట్రెజరర్ పొత్తూరి వెంకటపతి రాజు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్ లయన్ అనిల్ కుమార్ జైన్, లయన్ పి ఎస్ శర్మ, రీజియన్ చైర్ పర్సన్ శ్రీనివాస్ రెడ్డి జోనల్ చైర్ పర్సన్ లయన్ మల్లికార్జున స్వామి, లయన్ సుధా గణపతి,లయన్ జంపన సుమన్ వర్మ ,లయన్ అరిగెల బలరామ్మూర్తి, లయన్ గుర్రం రామకృష్ణ, లయన్ పట్నాల వెంకటరమణ,లయన్ రాచకొండ దుర్గారావు మరియు అమలాపురం లయన్స్ క్లబ్ సభ్యులు ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సవరప్పాలెం,సామంతకుర్రు,దేవాలయాలలో దోపిడీ చేసిన దొంగలు అరెస్టు

ప్రజాభూమి అమలాపురం



ఇటీవల సవరప్పాలెం సామంతకుర్రు దేవాలయాలలో చోరికి పాల్పడిన వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసారు. దేవాలయాలలో దొంగతనాలు చేస్తూ తప్పించుకుని తిరుగుతున్న మల్లాడి కాసురాజు పాండిచ్చేరి యానం చెందిన కొల్లాటి తిరుపతరాజులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పశ్చిమ గోదావరిజిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామం అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 10 కేజీల వెండిని, 2500/- రూపాయల నగదును, వారు నేరం చేయడానికి ఉపయోగించిన మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. ఛాలెంజ్ గా కేసును చేదించిన అమలాపురం రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్, రూరల్ ఎస్ ఐ శేఖర్ బాబు, అల్లవరం ఎస్ఐ తిరుమల రావు లకు జిల్లా ఎస్పీ కృష్ణారావు అభినందనలు తెలిపారనిడి ఎస్పీ ప్రసాద్ మీడియా సమావేశంలో తెలిపారు.

# సంక్షేమ సారథి ఎన్టీఆర్ - అభివృద్ధి ప్రదాత చంద్రబాబు!

## తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఎన్టీఆర్ . రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాస్.

ప్రజాభూమి,రామచంద్రపురం.



తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నాడు ఒక సంచలనం మైతే.. మొదటి గెలుపు ఒక చారిత్రాత్మకం మైయిందని, పార్టీకి కార్యకర్తలే మా బలం.. వారే మాక ఆదర్శనీయం వారి త్యాగాలు ఎప్పటికీ మర్చిపోము అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం రామచంద్రపురం నియోజవర్గంలో ఆపార్టీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు . తొలుత తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో, ఏడో వార్డునందు, అన్న క్యాంటీన్ ఆవరణలో, చప్పిడివారి సావరం, లలితా నగర్, పలు వార్డుల్లోనూ ఘనంగా నిర్వహించారు. మంత్రి సుభాష్, ఆయన తండ్రి సత్యం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరితో కలసి కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, దివంగత నేత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేసిసారు. ఈ సంధర్బంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ముఖ్యమంత్రిగా నాడు రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన మహా నాయకుడు ఎన్.టి.ఆర్ అని గుర్తు చేశారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో పార్టీ పుట్టుకొచ్చిం దని పేర్కొన్నారు . ఫించను పథకాన్ని తీసుకువచ్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి అని, మహిళలకు ఆస్థి హక్కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకు వచ్చారన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అని ఎన్టీఆర్ విశ్వసించిన సిద్ధాంతాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. గత వైసిపి పాలనలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఎన్నో అక్రమ కేసులు బనాయించారని, పార్టీను నామరూపాలు లేకుండా చేస్తామని కుట్రలు పన్నారన్నారని,తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు నమ్మిన ప్రజలు అహంకారంతో మితిమీరిన వైసిపి పాలనను భూస్థాపితం చేశారన్నారు. కష్టాలు ఎదు ర్కొని ధైర్యంగా నిలబడిన కార్యకర్తలు అందరికీ మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తెలుగు దేశం పార్టీ కోసం శ్రమించిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కోకో పంట ఉత్పత్తులకు ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పే యోచన

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా 2,400 ఎకరాలలో సాగవుతున్న కోకో పంట ఉత్పత్తులకు ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు చర్యలు చేపడుతన్నట్టు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా స్థాయి కో కో కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ తీరు పట్ల సరైన అవగాహన లేక గిట్టుబాటు ధరలు పొందలేకపోతు న్నారనీ ఈ నేపథ్యంలో జిల్లా అంతటికి ఒకే చోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పి రైతులకు కాయ రూపం లోనే గిట్టు బాటు ధరలు కల్పించాలన్నారు జిల్లా అంతటికి ఒకే చోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పేం దుకు శాస్త్రీయ విధానాలపై ప్రయోగాత్మకంగా అధ్యయనం చేయనున్నట్లు వెల్లడించారు. రైతులు నేరుగా కోకో కాయలను ప్రాసెసింగ్ యూనిట్కు తరలించి గుజ్జును విక్రయించుకునే అవకాశం కల్పించే దిశగా కమిటీ చర్యలు చేపట్టాలని సూచించారు. యూనిట్ నెలకొల్పేం దుకు వివిధ రకాల కోకో ప్రాసెసింగ్ యూనిట్లు సహ కారం మరియు ఉద్యాన విశ్వవిద్యాల యం సాంకేతిక సహకారం కోరాలని ఆదేశించారు. నేరుగా గుజ్జు నుండి అత్యంత నాణ్యత ప్రమాణాలతో ప్రాసెసింగ్ చేస్తూ గిట్టుబాటు ధరను పొందడానికి అవసరమైన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ అనుస రించాలని సూచించారు. కాయ నుండి గింజల వరకు ప్రాసెసింగ్ విధానాలపై రమ్య ఫుడ్స్ ప్రతినిధులు జిల్లా కమిటీ సభ్యులకు పూర్తి అవగాహన పెంపొందించారు. గుజ్జును ఏడు రోజులు పాటు బాక్సుల ద్వారా ప్రాసెస్ చేసిన పిదప ఐదు రోజులు పాటు ఫెర్మెంటేషన్, సీజన్లను బట్టి సోలార్ డ్రయ్యరులు ద్వారా ఎండ పెట్టాలని తదుపరి గింజల నాణ్యతను అంచనా వేస్తూ గిట్టుబాటు ధరలకు విక్రయించేలా విధివిధానాలను రూపొందించాల న్నారు. ముఖ్యంగా పోస్ట్ ప్రాసెసింగ్ విధానాలపై శాస్త్రీయ సాంకేతిక విధానాలతో ప్రయోగాత్మకమైన అధ్యయనానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ, కృషి వల ప్రతినిధి అడ్డాల గోపాల కృష్ణ, రమ్య ఫుడ్స్ ప్రతిని ధులు సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి అభ్యుదయ రైతు గుత్తుల సూర్య ప్రకాష్ ఉద్యాన అధికారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ ఆపరేషన్ పై విలేజ్ సర్వేయర్లకు శిక్షణ

ప్రజాభూమిఅమలాపురం,



అంబేద్కర్ కోనసీమ జిల్లా అభివృద్ధిలో డ్రోన్లు ప్రధాన పాత్ర పోషించేలా చర్యలుతీసుకుంటున్నట్టుజిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారుజిల్లా లో 32 మంది విలేజ్ సర్వేయర్లకు డ్రోన్ ఆపరేషన్ లపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శుక్రవారం అమలాపురం కలెక్టర్ ఛాంబర్ లో డ్రోన్లను ఎగరవేయడంలో శిక్షణ పూర్తి చేసుకున్న 32 మంది విలేజ్ సర్వేయర్లకు సర్టిఫికెట్లు, లైసెన్సులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డ్రోన్ టెక్నాలజీ ప్రస్తుత ఆధునిక యుగంలో అత్యంత కీలకమైన సాధనంగా మారిందని.. డ్రోన్ల ను ఉపయోగించడం ద్వారా అనేక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నట్టు ఆయన తెలిపారు. డ్రోన్ల ను భూమి పర్యవేక్షణ, వ్యవసాయం ,నిర్మాణరంగం, అగ్ని ప్రమాదాల నిర్వహణ, సైనిక పరిశీలన, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారన్నారు. డ్రోన్ టెక్నాలజీ అత్యంత సమర్థవంతంగా సమయాన్ని ఆదా చేస్తూ, ఖర్చులను తగ్గించి, సమర్థమైన ,సురక్షితమైనపరిస్థితులను అందిస్తుందన్నారు జిల్లాలో డ్రోన్ టెక్నాలజీని అందిపుచ్చుకొని అనేక పనులను సులభతరం చేసేందుకు శిక్షణ పొందిన డ్రోన్ ఆపరేటర్లను తయారు చేయాలనే ఉద్దేశంతో మొదటగా 32 మంది విలేజ్ సర్వేయర్లకు విజయవాడకు చెందిన డ్రోగో డ్రోన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా 5 రోజులపాటు ట్రైనింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. సంబంధిత సంస్థ 3 రోజులు థియరీ తరగతులు నిర్వహించి 2 రోజులు ప్రాక్టికల్ గా డ్రోన్లను ఎగురవేయడంపై శిక్షణ ఇచ్చారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి లాగ్ బుక్స్, సర్టిఫికెట్లు, డీజీసీఏ లైసెన్సులు జారీ చేయడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విలేజ్ సర్వేయర్లు జిల్లాలో భూముల సర్వే , ఆక్రమణకు గురైన భూములు, అక్రమ ఇసుక తవ్వకాలు, వరదల సమయంలో పర్యవేక్షణ, ఆహార అందించడం తదితర కార్యక్రమాల నిర్వహణలో వినియోగించుకుంటామన్నారు స్వయం సహాయక సంఘాల మహిళలు, వ్యవసాయ నేపథ్యమున్న విద్యార్థులు, విలేజ్ సర్వేయర్లు సుమారుగా 120 మందికి డ్రోన్ ఆపరేషన్ లపై అమలాపురం కలెక్టర్ కార్యాలయం లో శిక్షణ ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ శిక్షకుడు లీర్తి, విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.




# బాలికలు చట్టాల పట్ల అవగాహన కలిగి వుండాలి!

ప్రజాభూమి, రామచంద్రపురం

బాలికలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. నాగేశ్వరరావు నాయక్ తెలిపారు. స్థానిక వి ఎస్. ఎం. కళాశాల.లో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలు.. లైంగిక వేధింపులు.. అన్న అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. లైంగిక వేధింపులు బాలికలపై అధికమవుతున్న తరుణంలో ఫోక్సోచట్టం వారికి రక్షణ కవచంగా ఉపయోగపడు తుందన్నారు డి.ఎస్.పి. డి.రఘువీర్, సి.ఐ. శంకర్ నారాయణులు మాట్లాడుతూ బాలికలు వివిధ ఆకర్షనలకు లోనై పలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎ.జి.పి. ఎల్. కమల కుమారి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్ష కార్యదర్శులు పలివెల సత్యనారాయణ సాయిప్రసాద్ వాడ్రేవు, ఎం.ఎల్.ఎస్.సి సభ్యులు బొడ్డపాటి సురేష్ లు పోక్సో చట్టం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆలీ అన్సారి వైస్ ప్రిన్సిపల్ వి. రవీంద్ర , అధ్యాపకురాలు విజయ లక్ష్మి, ఈశ్వర రావు, న్యాయవాదులు గుబ్బల శ్రీను, బండి శ్రీను, పిల్లా పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి పై అన్ని కోణాలలో విచారణ ముమ్మారంగా కొనసాగిస్తున్నాం..

**రాష్ట్ర పోలీస్ కేంద్ర కార్యాలయం నుండి ఇద్దరు**

**సభ్యులు గల పోరానిక్స్ నిపుణుల బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తుంది.**

**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతికి గల కారణాలను వెలికి తీసే పనిలో నిమగ్నమై, అన్ని కోణాలలో విచారణ ముమ్మరంగా కొనసాగిస్తున్న ప్రత్యేక పోలీసు బృందాలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కేంద్ర కార్యాలయం, మంగళగిరి నుండి ఇద్దరు సభ్యులు గల ఫోరెన్సిక్ నిపుణుల బృందం నేర స్థలం వద్దకు వచ్చి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. డిఎస్పీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఈ కేసును పారదర్శకంగా దర్యాప్తు చేయడం జరుగుతుంది. ఈ కేసు దర్యాప్తుకు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి %-% హైదరాబాదు నుంచి విజయవాడ వరకు రెండు పోలీసు బృందాలు, విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వరకు మరో రెండు పోలీసు బృందాలు సిసి ఫుటేజ్ లను మరియు ఈ కేసు కు సంబంధించి అవసరమైన వ్యక్తుల యొక్క సమాచారం సేకరించి వారిని విచారిస్తున్నాము. ఒక దర్యాప్తు బృందాన్ని హైదరాబాదులో గల పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులను విచా రించి వారి యొక్క వాంగ్మూలం ను నమోదు చేయడమైనదని చెప్పారు.. ఈ కేసులో దర్యాప్తు పురోగతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలీసు ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తు న్నారు. ఈ కేసు దర్యాప్తుకు సంబంధించి ఎటువంటి వదంతులు, అవాస్తవాలు సోషల్ మీడియాలో ప్రచారం చేయరాదు తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేసి ప్రజలను రెచ్చ కొడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

కుల,మత,రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, అవాస్తవాలు ప్రచారం చేస్తూ జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాధ్యమాలలో పోస్టులను గుర్తిస్తే, వారిపై కేసులు నమోదు చేసి, కోర్టు ఎదుట హాజరు పరుస్తాం.

ఈ కేసుకు సంబంధించి ఎవరి వద్దనైనా, ఎటువంటి ఆధారాలు ఉన్నా శ్రీ దేవ కుమార్, కొవ్వూరు డి.ఎస్.పి (9440796620) కి సమర్పించగలరు. అదేవిధంగా ఈ కేసు దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటాం. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తూర్పుగోదావరి జిల్లా తెలిపారు

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం రంగసముద్రం పంచాయతీలో రంగసముద్రం ఎంపీటీసీ కలవకూరి రమణ నాయుడు ఆధ్వర్యంలో అయన కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43వ వసతులు పూర్తిచేసుకుని రోజు రోజుకు ప్రజల హృదయాలలో నిలిచిపోయిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈ సందర్భంగా కల్వకూరి రమణ మాట్లాడుతూ పార్టీ కోసం పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తామని అన్ని విధాల కార్యకర్తలకు అండగా నిలుస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కల్వకూరి చిన్న వెంకట సుబ్బయ్య, శివశంకర్, కేశవ, రమేష్, బండి ఓబులేసు, పాపయ్య, నాయబ్, శివ, రాజేష్, శ్రీనివాసులు, మురళి, శ్యామ్, సుధాకర్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## ఉగాది, రంజాన్ పండుగ. శుభాకాంక్షలు.

ప్రజాభూమి పోరుమామిళ్ల:



శ్రీ విశ్వ వసు నామ సంవత్సర చైత్రమాసం తెలుగు ఉగాది పండుగ సందర్భంగా పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారు ఏపీ. తెలుగు వారందరికీ ఇతర రాష్ట్రాల్లో ఉన్న మన తెలుగువారికి. విదేశాల్లో ఉన్న మన తెలుగు ఎన్ఆర్ఐ లకు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో తెలుగు ప్రజలందరూ కలిసిమెలిసి ఈ ఉగాది పండుగను జరుపుకోవాలని. ఆ భగవంతుడు అందర్నీ చల్లగా చూడాలని కోరుకుంటున్నాను. అలాగే రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ అల్లా అందరిని చల్లంగా చూడాలని ఆ అల్లాను కోరుకుంటున్నాను.

## ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక సదస్సు అటవీ రైతు అధికారి రఘునాథరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




జిల్లా అటవీ శాఖ అధికారి వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్ మరియు ప్రొద్దుటూరు సబ్ డివిజన్ అటవీ అధికారి దివాకర్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల రేంజ్ ఆఫీసర్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో అటవీ సిబ్బంది మల్లేపల్లి సెక్షన్ సిద్దవరం బీట్ పరిధిలోని చల్లగిరిగేల గ్రామం కోదండరామాలయం ప్రాంగణం నందు ఎర్రచందనం అక్రమ రవాణా, వణ్య ప్రాణుల వేటాడడం మరియు అడవికి నిప్పు పెట్టడం వలన కలిగే నష్టాలు కఠినమైన అటవీ చట్టాల గురించి మైదుకూరు "వీరభద్ర కలాజాత" వారిచే గ్రామస్తులు మరియు భక్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం లో దేవస్థానం కమిటీ మెంబెర్స్, అటవీ అధికారులు క్రిష్ణయ్య బీట్ ఆఫీసర్, మొబైల్ పార్టీ మరియు బేస్ క్యాంపు పిడబ్ల్యూఎస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా జెండాను ఆవిష్కరించిన మండల తేదేపా అధ్యక్షులు సుబ్బారెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మగారి మఠం



బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలిలో ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం అను నినాదం తో ఏర్పాటు అయి ప్రజల వద్దకె పాలన మరియు కిలో బియ్యం రెండు రూపాయలకు తీసుకువచ్చిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగు దేశం పార్టీ జెండాను మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీ పుట్టి 43 సంవత్సరాలు అయి నందున తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఒక పండుగలా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచులు వేమిరెడ్డి మునిరెడ్డి, నారాయణ, నాయకులు సాంబశివారెడ్డి ,పట్టాభి రామ్, పూజ శివ, శీలం నరసింహ గౌడ్ తో సహా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కానుకగా పేదలకు దుస్తులు పంపిణీ
### - టిడిపి మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి

ప్రజాభూమి, వేంపల్లె



రంజాన్ పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. శనివారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమం, స్థానిక బిడాలమిట్ట ప్రాంతంలోని పేదలకు టిడిపి మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వలి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గత 20 ఏళ్ల నుంచి ప్రతి ఏటా పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఫయాజ్, పీరా సాహెబ్, ఫరీద్, సైఫుల్లా, అబ్దుల్ రజాక్, ఇబ్రహీం, అబ్దుల్ రెహమాన్, సద్దాం, రెడ్డయ్య, తెలంగాణ వలి కుటుంబ సభ్యులు,పాల్గొన్నారు.

## ఉగాది , రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల టౌన్




శ్రీ విశ్వ వసునామ సంవత్సర చైత్రమాసం తెలుగు ఉగాది పండుగ సందర్భంగా తెలుగు వారందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు ఎంపీ అవినాష్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గాల తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో కలిసి మెలిసి ఈ ఉగాది పండుగను జరుపుకోవాలని అన్నారు. ఆ భగవంతుడు అందర్నీ చల్లగా చూడాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ అల్లా అందరిని చల్లంగా చూడాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , యువనాయకుడు రితీష్ రెడ్డి

**పాత్రికేయులకు దుస్తులు, స్వీట్స్ అందించిన ఎంపీటీసీ కల్వకూరి రమణ సేవలు అభినందనీయం రితీష్ రెడ్డి**

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ రామచంద్ర రిక్రియేషన్ ఆవరణలో కల్వకూరి రమణ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేలు నియోజవర్గం ఇంచార్జి రితీష్ రెడ్డి, బద్వేల్ కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న చేతుల మీదుగా దాదాపు 300 మందికి ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండగకు కావలసిన నిత్యం వస్తువులు మరియు బియ్యం తదితర సామాగ్రిని, అలాగే పోరుమామిళ్ల ఎలక్ట్రాన్ మీడియా విలేకరులకు దుస్తులు, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి, మాట్లాడుతూ మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాసవ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని మరియు క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని ఆయన అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని ఆయన పేర్కొన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని రితీష్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే పోరుమామిళ్ల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఉగాది మరియు రంజాన్ సందర్భంగా దాదాపు 35 మంది పాత్రికేయులకు బట్టలు, స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది. ఎంపిటిసి కలవకురి రమణ దాదాపు 300 మంది ముస్లిం సోదరులకు నిత్యవసర సరుకులు విలేకరులకు దుస్తులు స్వీట్లు తన సొంత డబ్బుతో సేవలు ఎంతో అభినందనీయమని ఎప్పుడు సేవా కార్యక్రమాలతోను పార్టీలో చురుగ్గా పాల్గొంటూ అందరి మన్నాళ్లు పొందే లీడర్ కల్వకూరి రమణ అని రితీష్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ నేను విద్యార్థి దశ నుండి విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కూడా పేదలకు నా వంతు సేవలు అందివడం పరిపాటిక వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, కరిముల్లా, నాయబ్, నాగేంద్ర, గణేష్, కేశవ, శివకుమార్, మురళి, కిషోర్, సుధాకర్, భాష, రాజేష్, అన్వర్, సుభాన్, వివేక్ చౌదరి వివేక్ చౌదరి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:




తెలుగు దేశం పార్టీ (టీడీపీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఒంటిమిట్ట సాయిబాబా గుడి వద్ద మరియు రామాలయం స్థానిక బస్టాండ్ కూడలిలో, అలాగే కొత్త మాధవరం, కొండమాచపల్లి, గ్రామాలలో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి అత్యంత ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించ బడ్డాయి. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మహానాయకుడు నందమూరి తారక రామారావు సేవలను స్మరించుకుంటూ, ఆయన సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లాలని నేతలు, కార్యకర్తలు పిలుపునిచ్చారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి జెండా ఎగరవేసి సంబరాలు జరిపారు. తెలుగుదేశం పార్టీకి గ్రామస్థాయిలోనూ విశేషమైన మద్దతు ఉందని నిరూపించేలా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజా సంకల్పయాత్ర, పథకాలపై చర్చసభలో టీడీపీ పాలనలో అమలు చేసిన పథకాలను ప్రస్తావిస్తూ, "ప్రజా సంక్షేమమే మా ధ్యేయం" అని నాయకులు స్పష్టం చేశారు. ఉచిత విద్య, ఆరోగ్య పరిరక్షణ, రైతు సంక్షేమం, సంక్షేమ పథకాలు వంటి కార్యక్రమాలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయడానికి పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. వేడుకల్లో టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, "జై టీడీపీ %-% జై ఎన్టీఆర్" నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొమర వెంకట నరసయ్య, మండల శాఖ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, నామాల వెంకటయ్య, మహిళా అధ్యక్షురాలు ఓబినేని సుబ్బమ్మ ,మీనిగ వెంకటరమణ, ఆలూరి వెంకటసుబ్బయ్య, మౌలాలి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగాది , రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు

ప్రజాభూమి పులివెందుల టౌన్





రాష్ట్ర తెలుగు ప్రజలకు, పులివెందుల నియోజకవర్గం ప్రజలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి శ్రీ విశ్వవసు నామ సంవత్సర చైత్రమాసం తెలుగు ఉగాది పండుగ సందర్భంగా తెలుగు వారందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, నియోజకవర్గాల తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో కలిసిమెలిసి ఈ ఉగాది పండుగను జరుపుకోవాలని అన్నారు. ఆ భగవంతుడు అందర్నీ చల్లగా చూడాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ అల్లా అందరిని చల్లంగా చూడాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా శ్రీ చైతన్య హైస్కూల్ లో ముందస్తు ఉగాది మరియు రంజాన్ ఉత్సవాలు
### - కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె








స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో ముందస్తు ఉగాది మరియు రంజాన్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల కృషిని అభినందించి, చదువుతో పాటు సాంస్కృతిక మరియు నైతిక విలువలను అలవర్చుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. విద్యార్థులు భవిష్యత్తులో పెద్ద విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉగాది మరియు రంజాన్ పండుగల పై ప్రసంగాలు సాంస్కృతిక ప్రదర్శనలుగా నాటికలు ప్రదర్శించారు. ఉత్సవాలను మరింత ఆహ్లాదకరంగా మార్చేందుకు విద్యార్థులు విభిన్న రకాల నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి, డైరెక్టర్లుబి. చైతన్య రెడ్డి, బి.చేతన్ రెడ్డి, అధ్యాపక బృందం మరియు సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ఇలాంటి సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలు విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, వారికి సంస్కృతి మరియు మరియు సంప్రదాయాలపై అవగాహన పెంచుతాయని నిర్వాహకులు తెలిపారు.

## అవాస్తవాలు రాయడం సరికాదు :ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల



ఓ ప్రముఖ పత్రికలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి బామ్మర్ది కొన్ని అక్రమాలు భూములు కబ్జాలు చేసినట్లుగా ఒక కథనం వచ్చిందని అందులో నిజాలు లేవని పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం వచ్చిన పత్రికలో ఎటువంటి నిజాలు లేవని దానిలో నాకు ఇద్దరు బామ్మర్దులు ఒక్క బామ్మర్ది శంకర్ రెడ్డి యాక్సిడెంట్ లో చనిపోయారు మరొక బామ్మర్ది కాశి నాయన మండలం మిద్దెల గ్రామపంచాయతీ సర్పంచ్ గా వెంకట్రామిరెడ్డి వారికి ఎటువంటి సంబంధం లేదని నా బంధుత్వానికి ముడిపెట్టి అక్రమాలకు పాల్పడుతున్నారని రాయడం కరెక్ట్ కాదని దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముడి పెట్టడం కరెక్ట్ కాదని ఎవరైనా అలాంటి అక్రమాలకు కబ్జాలకు పాల్పడినప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు లేదని అనవసరంగా ఎమ్మెల్సీగా నాకు అంట కట్టడం కరెక్ట్ కాదని పత్రికా ముఖంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి తెలియజేశారు.

## తులసి రెడ్డిని కలిసిన ఎర్రగుంట్ల కాంగ్రెస్ నాయకులు

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లెలో ఉన్న ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా శనివారం యర్రగుంట్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు కలిశారు. అలాగే జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సుబ్రమణ్య శర్మ ఆధ్వర్యంలో తులసిరెడ్డికి శాలువతో సత్కరించారు. యర్రగుంట్లలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై తులసిరెడ్డి చర్చించారు. కూటమి ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి పోరాటం చేసేందుకు సిద్ధం కావాలని కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని తులసిరెడ్డికి యర్రగుంట్ల నేతలు చెప్పారు. అధికారంలోకి పార్టీ రాలేదని నిరుత్సాహ పడకుండా ఉత్సాహంగా పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని తులసిరెడ్డి సూచించారు. 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి పార్టీ అధికారం లోకి వచ్చిందని కాబట్టి కాంగ్రెస్ పార్టీ కూడ అధికారంలోకి రావడం ఖాయమని కాబట్టి రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. తులసిరెడ్డిని కలిసిన వారిలో ఏపీసీసీసోషల్ మీడియా మాజీ కో ఆర్డినేటర్ జానకి రాం, ఎర్రగుంట్ల మండల మాజీ అధ్యక్షులు జయరామిరెడ్డి, మంజుల రాఘవ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవం- జెండా ఆవిష్కరణ చేసిన సర్పంచ్‌సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు మాట్లాడుతూ 'తెలుగుదేశం కుటుంబ సభ్యులకు' శుభాకాంక్షలు. 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ..మన తెలుగుదేశం పార్టీ. 'అన్న' నందమూరి తారక రామా రావు దివ్య ఆశీస్సుల తో...సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్య మానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణం. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం.తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండాఆడపడుచులకు అండగా నిలిచిన జెండా. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా... మన పసుపు జెండా! తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు..ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉంది. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం. అని తెలుగుదేశం పార్టీ జెండా గురించి చక్కగా వివరించారు.

## కార్యకర్తలు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలి మున్సిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య

ప్రజాభూమి, మార్కాపురం




మార్కాపురం పట్టణంలో ని 33 వ వార్డు నందు శనివారం న కౌన్సిలర్ నాలి కొండయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాలి కొండయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తన శక్తిమేర తెలుగుదేశం పార్టీ కోసం పనిచేయాలని పార్టీ అభివృద్ధి కోసం నాయకులు తోడ్పాటు అందించాలని,వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డులో విజయం సాధించాలని దానికి ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని కోరారు వార్డులో 60 ఓట్లకు ఒక కుటుంబ సాధికార సభ్యులను ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ బలోపేత్వానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు పోలేరమ్మ గుడి వైస్ చైర్మన్. పిక్కిలి రామాంజనేయులు, మాజీ. కౌన్సిలర్చలవాది వెంకటేశ్వర్లు, బాదురయ్య, చౌదరివెంకటేశ్వర్లు,మౌలాలి ,వెంకటయ్య,సుబ్బారెడ్డి,నాయక్, అల్లూరయ్య,జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పాస్టర్ ప్రవీణ్ పగడాల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్, పట్టణ క్రైస్తవులు ఆధ్వర్యంలో శనివారం ఉదయం భారీ ర్యాలీని నిర్వహించారు, కాలేజీ రోడ్లో గల తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చ్ దగ్గర నుండి పట్టణ పురవీధుల గుండా సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు శాంతియుత ర్యాలీని పట్టణ క్రైస్తవులు నిర్వహించారు, కోర్టు సెంటర్లో కొద్దిసేపు మానవహారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల గారిపై దాడి చేసిన ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలి అని క్రైస్తవులు పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు, క్రైస్తవులు ఎప్పుడు శాంతిని కోరుకుంటారని వారు అన్నారు, ఈ ర్యాలీలో పాస్టర్సఅసోసియేషన్ డివిజన్అధ్యక్షులు నందిగం ఫ్రాంక్లిన్, పట్టణ అధ్యక్షులు పాస్టర్ పులుకూరి ఆంద్రూస్, పాస్టర్లు మంచి ఏలియా, పులుకూరి అమృతేజ్, నిరీక్షణ, పాస్టర్ విజయ్ భాస్కర్, 16 వ వార్డు కౌన్సిలర్ దారి వేముల హర్షిత బాబి, 11వార్డు కౌన్సిలర్ ఉత్తంకుమార్, ఆనంద్ ఎలీషా, జోనా తాను, అబ్రహం, విలియం, ప్రభాకర్, ఆదాం, సంద్రపాటి కాలేబు, చాట్ల డేనియల్, రూబేను, లిడియమ్మ, 400 క్రైస్తవులు పాల్గొన్నారు.

## తెలుగుప్రజలకు శ్రీ.విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు బిజె పి పట్టణ అధ్యక్షులు పాదర్తి.ఆంజనేయులు

ప్రజాభూమి,మార్కాపురం,



మార్కాపురం తెలుగువారి పండుగ ఉగాది పండుగ షడ్రుచులకు నిలువెత్తు నిదర్శనమని అని బీజేపీ మార్కాపురం పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు శనివారం న ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు వారందరికీ శ్రీ విశ్వ వసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని తెలిపారు. జీవితంలో ఆనందోత్సాహాలను పంచేందుకు వచ్చేదే ఈ ఉగాది పండుగని ఆంజనేయులు అన్నారు. ఈ ఉగాది ప్రజల జీవితాల్లో ఉషస్సులు నింపాలని,అలాగే యువత ఉన్నత శిఖరాలను అధిరోహించేలా వారికి సర్వ శుభాలు కలగాలని ఆయన అభిలషించారు. దేశ,రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపుతుందని బిజెపి మార్కాపురం పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు ఆకాంక్షించారు.

## అడవి జంతు బాధితులకు నష్టపరిహారం చెక్కులు అందజేత

ప్రజాభూమి,మార్కాపురం,



మార్కాపురం రేంజ్ పరిధిలో గొట్టిపడియా బీట్ పరిధిలో రెసుకుక్కల చేత చంపబడిన (కాల్ఫ్) దూడలకు నష్టపరిహారం కింద ఇద్దరు వ్యక్తులు గుండంచెర్ల గ్రామం చెందిన గోరంట్ల. వెంకటరెడ్డికి 46000 , దూదేకుల మాబు కు 23000 రూపాయల చెక్కులను డిప్యూటీ డైరెక్టర్ మార్కాపురం వారు మంజూరు చేయడమైనది. మార్కాపూర్ రేంజి ఆఫిసరు బి.వరప్రసాద్ పశుయజమానులకు నష్టపరిహారంకింద డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మార్కాపూర్ జి. నాగరాజు జమ్మనపల్లి వి ఎస్ ఎస్ ఛైర్పర్సన్ వెన్న.శేషిరెడ్డి సమక్షములో లబ్దిదారుల కి చెక్ లు అందజేస్తూ అడవి లో వన్య ప్రాణులకు ఏటువంటి హాని తలపెట్టకుడదు. అటవీరక్షణలో అటవీ అధికారులకు సహకరించవలేనని, వన్యాప్రాణులు వలనమీ జంతువులు గాయాలు కలిగిన కాని చంపబడిన,అటవీ అధికారులకు వెంటనే తెలుపగలరు. అటవీ అధికారుల అనుమతి లేకుండా అడవి లోకి ప్రవేశించ కూడదు అని,ఉచ్చులు, వలలు,కలిగి వున్నా అడవికి నిప్పు పెట్టే పనులు చేసిన వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 కింద కేసులు నమోదు చేయుదురని గుర్తించి అడవి రక్షణలో మీ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు...

## తెలుగుప్రజలకు శ్రీ. విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి.



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ఈ జీవితం షడ్రుచుల సంగమం అని, మనకు గుర్తు చేసే తెలుగువారి పండుగ ఉగాది అని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. తీపి, చేదు కలిస్తేనే జీవితమని ఆయన పేర్కొన్నారు. తెలుగు వారందరికీ శ్రీ విశ్వ వసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జీవితంలో ఆనందోత్సాహాలను పంచేందుకు వచ్చేదే ఈ ఉగాది పండుగని ఏలూరి అన్నారు. ఈ ఉగాది ప్రజల జీవితాల్లో ఉషస్సులు నింపాలని, అలాగే యువత ఉన్నత శిఖరాలను అధిరోహించేలా వారికి సర్వ శుభాలు కలగాలని ఆయన అభిలషించారు. దేశ, రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు.

## ఘనంగా టిడిపి అవిర్భావ దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను టిడిపి నేతలు జరుపుకున్నారు. టిడిపి 43వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా వేంపల్లెలోని టిడిపి కార్యాలయం వద్ద టిడిపి జెండాను మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి ఎగుర వేశారు. అలాగే టిడిపి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతి కోసం టిడిపి పార్టీని ఎన్టీఆర్ స్థాపించడం జరిగిందని చెప్పారు. టిడిపి పార్టీకి కార్యకర్తలే పునాదులు అన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం 43 సంవత్సరాల క్రితం పుట్టిన జెండా అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లతో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో అక్రమ కలప రవాణా చేస్తున్న వ్యక్తినిఅదుపులోకి తీసుకోవాలంటూ గిరిజనుల ఆందోళన....

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలంలోని పరిమితదక గిరిజన ప్రాంతం నుండి అటవీ సంపదను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకోవాలని కోరుతూ గిరిజనులు ఆ గ్రామంలో శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మర్రివీడుకు చెందిన సఖిరెడ్డి బుజ్జి అలియాస్ కర్రి బుజ్జి అనే వ్యక్తి అటవీ సంపదను అక్రమంగా తరలించుకొని పోతున్నారని గిజనులు ఆరోపించారు. ఎటువంటి సంబంధం లేకపోయినా మాపై ఫారెస్ట్ అధికారులు కేసులు బనాయించి గిరిజనుల మైన మాపై చర్యలు తీసుకోవడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నస్తున్నారు. తమ ఆవేదన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు గుర్తించి గిరిజనేతరుడు ఇక్కడ కి వచ్చి పెత్తనం చెల్లయించడం మేగాకుండా మాలో మాకే విభేదాలు సృష్టించి ఇక్కడ గిరిజనులతో సత్సంబంధాలు పెట్టుకుని గిరిజనులు ఎదురు తిరిగితే వారిపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని వారు ఆరోపించారు. ఎక్కడ గిరిజనులపై పెట్టిన తప్పుడు కేసులను విరమింప చేయకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతామని అప్పటికి న్యాయం జరగకపోతే అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వద్దకు వెళ్లి వినతి పత్రాన్ని అందజేస్తామని వారు సత్వర చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టుతామని వారు హెచ్చరించారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గ వై సి పి లీగల్ సెల్ అధ్యక్షునిగా నాగేంద్రరాజు పలివెల

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు,



ప్రత్తిపాడు నియోజకవర్గ వై సి పి లీగల్ సెల్ అధ్యక్షునిగా మరో సారిపలివెల నాగేంద్రరాజు వైసిపి అధిష్టానం నియమించింది. ఆయనను ఎంపిక చేసినందుకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంకి,ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జి ముద్రగడ గిరిబాబుకి ఋణపడి ఉంటానని నాగేంద్ర రాజు పలివెల ఒక ప్రకటలో తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని,ప్రజలపక్షనా వైయస్సార్సీపీ పార్టీ పోరాడుతుందని, పార్టీ విదివిధానాలకు లోబడి,ప్రజల పక్షాన లీగల్ సెల్ పోరాడుతుందని, లీగల్ సెల్ సభ్యుల అందరూ ఎల్లప్పుడూ నియోజకవర్గంలో అందుబాటులో ఉంటారని లీగల్ సెల్ అధ్యక్షులు నాగేంద్ర రాజు మీడియా ముఖంగా తెలియచేసారు.

## తుమ్మల ఐశ్వర్యని అభినందించిన శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు నవోదయ సీటు సాధించడంతో జ్ఞాపికతో సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు,



జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి సీటు సాధించిన తుమ్మల ఐశ్వర్యని ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు జ్ఞాపికను బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా దాసం శేషారావు మాట్లాడుతూ జవహర్ నవోదయ ఫలితాల్లో మా విద్యార్థిని తుమ్మల ఐశ్వర్య సత్తా చాటి ఓపెన్ కేటగిరీలో సీటు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐశ్వర్య తల్లిదండ్రులకు కూడా అభినందనలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉత్తరకంచి,వేములపాలెం గ్రామాల్లో టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు,



ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు సర్పంచ్ మంతెన వెంకటరమణ,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు ఆధ్వర్యంలో టిడిపి జెండా ఎగురవేశారు. అలాగే వేములపాలెం గ్రామంలో టిడిపి రాష్ట్ర యువత కార్యదర్శి లొండ లోవరాజు ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా వారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,తెలుగు వారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన అన్న నందమూరి తారక రామారావుని స్మరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో అనపర్తి దుర్గ, పొనగంటి వీర్రాజు,వెన్నా దొర బాబు,అర్జురపు రాంబాబు,దండు రాంబాబు,బొజ్జా భావనరుషి, గంధం అప్పలరాజు,జెడ్డా శ్రీను తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏలేశ్వరం నగర పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షులు మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను పార్టీ శ్రేణుల సమక్షంలో పట్టణ అధ్యక్షులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులకు,కార్యకర్తలకు స్వీట్లు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోపి, నారాయణ స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు, కౌన్సిలర్లు పెంద్ర శ్రీను,కోణాల వెంకటరమణ, ఎండగుడి నాగబాబు, రాయుడు చిన్నా,సామంతుల గోపి,గట్టెం పెదకాపు, అనంతారపు రాజు,రుచి రమేష్ అధిక సంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణముల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో సమగ్ర శిక్ష కాకినాడ జిల్లా వారి ఆధ్వర్యంలో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాలకు సంబంధించిన 31 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ విద్యార్థులకు అలింకో సంస్థ వారి వీల్ చైర్లు, సిపి చైర్లు, రో లెటర్లు, బ్యాటరీ సైకిళ్లు, ట్రై సైకిల్లు, చెవి మిషన్లు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఎంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, మారిశెట్టి భద్రం ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జిల్లా విభిన్న ప్రతిభావం అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, మండల ప్రత్యేక అధికారి హౌసింగ్ పీడీ, ఎంపీడీవో, మూడు మండలాల ఎంఈఓ లు, యుటిఎఫ్ నాయకులు, మూడు మండలాల ఐఆర్పిలు, ఎంఆర్సి సిబ్బంది, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



స్థానిక రేఖపల్లి జంక్షన్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సంని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి కొబ్బరి కాయలు కొట్టి, పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అనంతం తెలుగుదేశం పార్టీ జండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ నేను తెలుగువాడిని నాది తెలుగుదేశం పార్టీ అంటూ 1982, మార్చి 29వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటలకు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ప్రకటించారని అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవ పునరుద్ధరణకే తన జీవితము అంకితమని ప్రతినబూనారు ఎన్ టి ఆర్. ఆ తర్వాత అన్నీ సంచలనాలే ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ తెలుగు ప్రజల జీవనాడిగా రూపుదిద్దుకుంది అని తెలిపారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే అంటే 1983 జనవరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అద్భుతమైన విజయంతో ఎవరూ చెరపలేని రికార్డును సృష్టించిందని, ఎన్టీఆర్ నాయకత్వంలో టీడీపీ 294 సీట్లలో 202 గెలుచుకుందనీ, ఈ విజయం భారత రాజకీయాల్లోనే పెను సంచలనం సృష్టించిందనీ తెలిపారు.. మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేకంగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనా ఈ పార్టీదే నని, ఎన్టీఆర్ మరణం తరువాత ఆయన ఆశయ సాధనంలోనే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు, కార్యదర్శి బురకా కన్నారావు, జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, ఎంపిటిసి వాళ్ల వేంకటేశ్వర రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జంగాల మల్లికార్జునరావు, గొంది చంద్రయ్య, ముత్యాల సిద్ధు. బీరకా సూర్య ప్రకాష్. శ్రీరామగిరి ఆలయ చైర్మన్ పెందుర్తి సుదర్శన్. మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్. సవలం రాజేంద్ర ప్రసాద్. పాయం రామారావు. సారయ్య సిరమయ్య. రేవు సింహాచలం, నానారపు దుర్గరావు, పెట్ట ముత్యాలరావు, కోట్ల బాలయ్య, బొర్రా ఆది, మండల గ్రామస్థాయి నాయకులు, తెలుగు మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నూతన వధూవరులు మూడు జంటలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్ళికానుక 60 వేల రూపాయలు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని జ్యోతుల నవీన్ ఇంటివద్ద గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన కొవ్వూరి ఆదిలక్ష్మి కిర్లంపూడి మండలం వీరవరం గ్రామానికి చెందిన సానా నూకరత్నం, అదే గ్రామానికి చెందినదంతా ఉమా మహేశ్వరి ముగ్గురి జంటలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందిస్తున్న 20 వేల రూపాయలు పెళ్లి కానుక చొప్పున 60 వేల రూపాయల చెక్కులను జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా జ్యోతుల నవీన్ పేద ఇంటి ఆడబిడ్డ వివాహానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నారని వివాహానికి తొమ్మిది రోజులు ముందు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భారత్ బాబు, మారిశెట్టి భద్రం, కన్నబాబు, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, రేఖ బుల్లి రాజు, బోదిరెడ్ల సుబ్బారావు, తవటం వీరభద్రరావు, ఉప్పలపాటి బుల్లి అబ్బులు, కొండ్రోతు శ్రీను, నండ్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

9
ఆదివారం
మార్చి 30
2025

# ప్రజాభూమి

## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభా కాంక్షలు తెలియజేశారు. మన ముంగిళ్ళకు వచ్చిన ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. ఉగాది పండుగ ఈసారి విశ్వావసు అనే గంధర్వుడి పేరిట వచ్చిందని, ఈ ఉగాది పండుగకు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. "జీవితం కష్టసుఖాల సమ్మేళనం. మన ఉగాది పచ్చడిని అందుకు నిదర్శనంగా భావిస్తాం. గత ప్రభుత్వ పాలన కష్టాలమయం కాగా, ఇప్పుడు ప్రజలకు సుఖాలను అందించే మంచి పాలన ఏపీలో ప్రజల ముంగిటనకు వచ్చింది. చైత్రమాసపు శోభతో వసంతాన్ని మోసుకువచ్చిన శ్రీ విశ్వావసు నామ ఉగాది తెలుగు లోగిళ్లను సిరిసంపదలతో పచ్చగా ఉంచాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## సూపర్ సిక్స్ పథకాలు అమలు ఎప్పుడు

### బయ్యరపు రవి కిషోర్ ఆవేదన!




ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- వైఎస్ఆర్సిపి నాయకులు బయ్యరుపు రవి కిషోర్ శనివారం పత్రికా ముఖంగా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలను అధికారంలోకి వస్తే అమలు పరుస్తామని రాష్ట్ర ప్రజలకు నమ్మబలికారని కానీ,అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకుండా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కారని వైసీపీ నాయకులు బయ్యారపు రవి కిషోర్ ఆవేదన చెందారు.గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీతి-నిజాయితీతో పాలన అందించారని,ప్రజలకు ఇచ్చిన మాటను వాగ్దానాలను తుచ-తప్పకుండ పాటించారని,కానీ నేడు కూడా ప్రభుత్వం మాయమాటలతో గారడి చేస్తుందని రవికిషోర్ తెలిపారు.సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెబుతూనే ధరలు తగ్గిస్తామని, ఉద్యోగ అవకాశాలు పెంచుతామని, కరెంట్ బిల్లులు పెంచబోమని, గత ప్రభుత్వం అమలు చేసిన పన్నుల భారాన్ని ప్రజలకు నష్టం చేసే విధానాలను అమలు చేయబోమని ప్రకటనలు చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసగిం చారన్నారు. అధికారం చేపట్టిన వెంటనే ధరలు తగ్గిస్తామని మాయ మాటలు చెప్పిన చంద్రబాబు నాయుడు ధరలు పెరుగుతున్న అదుపు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని బయ్యారపు రవి కిషోర్ తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 కంత రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా మారుస్తానని అలాగే ఇప్పుడు p4 ఫోర్ కొత్తగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతామని గాలిలో మేడలు కట్టే విధంగా ఆంధ్ర ప్రజలను మోసం చేయడం కోసం ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మహి ళలకు ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, విద్యా దీవెన, 50 సంవత్సరాలకే పెన్షన్, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 1500 రూపాయలు ఇస్తానని కల్లబల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చే చంద్రబాబు నాయుడుని అధికారానికి ఆమడ దూరం పంపే పరిస్థితి తెచ్చుకున్నాడని విమర్శలు చేసారు. అలాగే నందిగామ,తిరుపతి, చిత్తూరు పలు చోట్ల ఎంపీపీ,జడ్పిటిసి ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలు పొందడం ఆనందదాయకమని,2029 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఓటమి చెందడం ఖాయమని,అలాగే వైయస్సార్సీపీ విజయ కేతనం ఎగరవేయడం తధ్యమన్నారు.




## అభినందన అవినూస్ ప్రైవేట్ లిమిటెడ్ లో ముందు చూపు పెట్టుబడి కి విలువైన రాబడి త్వరపడండి!

**-40అడుగుల రహదారులు!**
**డ్రైనేజీ సౌకర్యం!**
**-ప్రశాంతమైన వాతావరణం!**
**-రంగు-రంగుల విద్యుత్ దీపాలతో!**
**-వాటర్ ట్యాంక్ నిర్మాణం కలిగి!**
**-అన్ని మౌలిక వసతులు కలిగి!**
**-సొంత ఇంటి కల నిజం చేసుకునే వారికి సదవకాశం!**
**-ఇటు నివాసాల మధ్య అభినందన ఫ్లాట్స్ లభ్యం!**
**-సరసమైన ధరలకే విలువైన ప్లాట్స్ లభ్యం!**




ప్రజాభూమిప్రతినిధి,ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం జి. కొండూరులో....అలాగే పలచోట్ల అభినందన అవినూస్ ప్రైవేట్ లిమిటెడ్... వారు రియల్ ఎస్టేట్ నిర్వాహకులు,ప్రతి ఒక్కరు సొంత ఇంటి కల నిజం చేసుకునేటందుకు అతి తక్కువ ధరల్లో....విలువైన భూములను ప్లాట్లుగా నిర్మించి,ఇంటి నివాసాల మధ్య ఓపెన్ ప్లాట్స్ లను నెలకొల్పడంపై కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. .......ఏది ఏమైనా ప్రకృతి ఒడిలో...... ప్రశాంతమైన వాతావరణంలో....నివాసాలకు అతి చెరువులో అభినందన అవినూస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నిర్మించిన ఓపెన్ ప్లాట్స్ వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.40 అడుగుల రహదారులతో...డ్రైనేజీ సౌకర్యాలతో ప్రహరీ గోడ నిర్మాణంతో....ప్రశాంతమైన వాతావరణంలో,రంగు-రంగుల విద్యుత్ స్తంభాలతో,నీటి సమస్య లేకుండా వాటర్ ట్యాంక్ నిర్మాణం కలిగి,అన్ని మౌలిక వసతులతో సొంత ఇంటి కల నిజం చేసుకునే వారికి అభినందన ఓపెన్ ప్లాట్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అనడంలో సందేహం లేదు!.....ఏదిఏమైనా అభినందన అవినూస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్లాట్లను 221 జాతీయ రహదారి విజయవాడ-భద్రాచలం- జి.కొండూరు ప్రధాన రహదారి పక్కన కొండపల్లి రైల్వే స్టేషన్ కి అతి చెరువులో, కొండపల్లి ఐడియా కి సమీపాన, విజయవాడ ధర్మల్ పవర్ స్టేషన్ సమీపాన.... అన్ని మౌలిక వసతులతో ఫ్లాట్స్ లభిస్తుండటంతో కొనుగోలు దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఫ్లాట్స్ కొనుగోలు చేసే వారికి వెంటనే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయడం....అలాగే బ్యాంకు రుణం పొందే అవకాశం కల్పించడం...శుభ పరిణామని వినియోగదారులు తెలియచేస్తుండటం విశేషం!ఏది ఏమైనా అభినందన అవినూస్ ప్రైవేట్ లిమిటెడ్ లో ముందస్తు పెట్టుబడి పెట్టి....ఫ్లాట్స్ కొనుగోలు చేసే వారికి భవిష్యత్తులో విలువైన రాబడి వస్తుందని, ఫ్లాట్స్ కొనుగోలు చేసేవారు.. 93935 55555,9347675012..ఈ నెంబర్లను సంప్రదించాలని అభినందన అవినూస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కోరుతున్నారు.ముందు చూపు పెట్టుబడికి విలువైన రాబడికి రాండి.... వెంటనే త్వరపడండి.







## కుంటముక్కల గ్రామంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, జి. కొండూరు ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం కుంటాముక్కల గ్రామంలో తెలుగుదేశం మండల పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సుఖవాసి శ్రీ హరి ఆధ్వర్యంలో తదితరుల నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి,పండ్ల పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు శ్రీహరి మాట్లాడుతూ,తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారని,అంతే కాకుండా ఒక ప్రాంతీయ పార్టీ లోకసభలో ప్రధాన ప్రతిపక్షంగా నిలిపిన గణతకూడ ఆయనకే దక్కడం విశేషం అన్నారు.కుల- మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ రూపు దిద్దారని ఆయన కొనియాడారు. తెలుగు దేశం పాలనలోనే అణగారిన వర్గాలకు కులాలకు రాజకీయంగా సామాజికంగా గుర్తింపు లభించిందని బడుగుల బతుకులు బాగుపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677